నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 4 | సంచిక: 288 | బుధవారం,11 మార్చ్ 2026 | పేజీలు - 8 | వెల : 3/-




## వెలుగుమట్ల బాధితుల సమస్యపై కవిత ఆగ్రహం.. ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు




హైదరాబాద్, **వాస్తవ తెలంగాణ న్యూస్:** భూదాన్ భూములు అంటేనే పేద వాళ్ళకు ఇచ్చినవని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. వెలుగుమట్ల బాధితులకు మద్దతుగా ఖమ్మం అంబేద్కర్ భవన్‌లో నిరాహారదీక్ష చేసిన కవితను పోలీసులు అరెస్ట్ చేసి హైదరాబాద్‌కు తరలించారు. ఈ సందర్భంగా జాగృతి కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. వెలుగుమట్ల ఇళ్లు కూలగొట్టి అధికారులు కర్కశంగా వ్యవహరించారని మండిపడ్డారు. బాధితులను అంబేద్కర్ భవన్‌లో ఉంచారని.. బాధితుల పట్ల ప్రభుత్వం పగబట్టినట్టుగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, జేఏసీ నేత విశారదన్‌తో కలిసి ఉద్యమించామని కవిత అన్నారు. నిరవధిక దీక్షకు దిగితే తాను టెర్రరిస్ట్ అయినట్లు అరెస్ట్ చేశారని ఫైర్ అయిన కవిత.. సమస్య పరిష్కారం అయ్యే వరకు దీక్ష కొనసాగుతుందని స్పష్టం చేశారు. పెద్ద వాళ్లకు భూములు అప్పగించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చూస్తోందని ఆరోపించారు. కూలగొట్టిన చోటే వాళ్ళకు ఇళ్ళు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం పట్టుకుని తిరిగే రాహుల్ గాంధీ.. వెలుగుమట్లలో ఏం జరిగిందో తెలుసుకోవాలన్నారు. వెలుగుమట్ల బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ రాహుల్ గాంధీకి లేఖ రాయనున్నట్లు తెలిపారు. ఒక్కరి తప్పు ఉంటే అందరి ఇళ్ళు కూల్చుతారా అని ప్రశ్నించారు. బాధితుల్లో ఇంటర్మీడియట్, డిగ్రీ పిల్లలు ఉన్నారని... వారు పరీక్షలు ఎలా రాయాలని నిలదీశారు. 'కలెక్టర్‌కు బాధ్యత ఉందా.. ముగ్గురు మంత్రులకు ఇది కనపడటం లేదా' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏం అధికారం ఉందని కష్టపడి కట్టుకున్న ఇళ్లను కూల్చుతారని ప్రశ్నించారు. అవసరం అయితే కోర్టులో పిల్ వేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద వాళ్ళ పట్ల లెక్కలేనితనంతో వ్యవహరిస్తోందంటూ కవిత




## కాలుష్యరహిత నగరంగా మారుద్దాం

**మూడు కమిషనరేట్‌ల ఏర్పాటుతో మీకు చేరువగా అధికారులు**

**సమన్వయంతో పనులు చేయించుకునే బాధ్యత మీది : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

(మిగతా 2లో..)

## రైతులపై కేసులు నమోదు చేస్తే తీవ్ర పరిణామాలు.. బండి సంజయ్ హెచ్చరిక



హైదరాబాద్, **వాస్తవ తెలంగాణ న్యూస్:** రాజన్న సిరిసిల్ల జిల్లాలో రంగనాయక్ సాగర్ కెనాల్ పనులు పూర్తి చేయాలంటూ నిరసనకు దిగిన రైతులను అరెస్ట్ చేయడాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ ఖండించారు. ఈరోజు(మంగళవారం) కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని రైతులు నిరసన చేస్తే వారిని అరెస్ట్ చేస్తారా అంటూ మండిపడ్డారు.

(మిగతా 2లో..)

## ఆ కేసులో...




హైదరాబాద్, **వాస్తవ తెలంగాణ న్యూస్:** ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్ రావుకు ఊరట లభించింది. సుప్రీంకోర్టు షరతులతో కూడిన రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. రూ.35 వేల పూచీకత్తు, ఇద్దరు వ్యక్తుల ష్యూరిటీతో బెయిల్ మంజూరు చేసింది. జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ మహదేవన్ ల ద్విసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. ఈ కేసులో ప్రభాకర్‌రావుకు అరెస్టు నుంచి మినహాయింపు ఇచ్చింది సుప్రీంకోర్టు. ట్రయల్ కోర్టు అనుమతి లేకుండా ప్రభాకరరావు విదేశీ పర్యటన చేయొద్దని తెలిపింది. సాక్షులు, ఆధారాలను ప్రభావితం చేయొద్దని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు సహకరించాలని సుప్రీంకోర్టు ఆదేశం..

## కొత్త గవర్నర్ శివప్రతాప్ శుక్లాకు స్వాగతం పలికిన సీఎం



హైదరాబాద్: **వాస్తవ తెలంగాణ** తెలంగాణ గవర్నర్‌గా ఇటీవల నియమి తులైన శివప్రతాప్ శుక్లా ఆ హోదాలో తొలిసారి రాష్ట్రానికి వచ్చారు. ఈ మేరకు శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు సీఎం రేవంత్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో రేవంత్ రేడితోపాటు మంత్రి శ్రీధర్ బాబు, సీఎస్ రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి కూడా ఉన్నారు. గవర్నర్ దంపతులతో సీఎం రేవంత్ కాసేపు మాట్లాడారు. రేపు హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్ కొత్త గవర్నర్‌తో ప్రమాణం చేయించనున్నారు.

## అభివృద్ధే ప్రధాన లక్ష్యం




హైదరాబాద్: **వాస్తవ తెలంగాణ న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమం, ఉపాధి అవకాశాల పెంపు, పారిశ్రామిక అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని రాబోయే బడ్జెట్‌ను సమగ్రంగా రూపొందించే దిశగా కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.ఇవాళ రాష్ట్ర సచివాలయంలో కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీలు, గనులు, భూగర్భ శాఖల ఉన్నతాధికారులతో ఆయన ప్రీ-బడ్జెట్ సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర బడ్జెట్ నేపథ్యంలో ఆయా శాఖల ప్రాధాన్యతలు, ప్రస్తుతం అమలవుతున్న కార్యక్రమాల పురోగతి, ఉపాధి అవకాశాల విస్తరణ, ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా చేపట్టాల్సిన చర్యలపై సమగ్రంగా చర్చ జరిగింది. ఈ సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రజల జీవనోపాధి, ఉద్యోగ అవకాశాలు, పరిశ్రమల అభివృద్ధి, కార్మికుల సంక్షేమం ప్రభుత్వ ప్రాధాన్యతల్లో ముందుంటాయని, రాబోయే బడ్జెట్‌లో ఈ అంశాలకు ప్రత్యేక శ్రద్ధ చూపుతామని హామీ ఇచ్చారు.

## కేంద్ర మంత్రులకు మంత్రి పొన్నం లేఖ




హైదరాబాద్: **వాస్తవ తెలంగాణ న్యూస్:** రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కు బహిరంగ లేఖ రాశారు. రాష్ట్రానికి ఇచ్చిన హామీల అమలులో కేంద్రం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని పొన్నం ప్రభాకర్ లేఖలో కోరారు. కేంద్రం నుంచి వచ్చే నిధులు దయ కాదు.. తెలంగాణ హక్కు అన్నారు. పన్నులు చెల్లిస్తున్నప్పుడు ప్రజల అభివృద్ధికి ఎందుకు చర్యలు చేపట్టట్లేదని పొన్నం లేఖలో పేర్కొన్నారు. పెండింగ్ ప్రాజెక్టులపై బండి సంజయ్, కిషన్‌రెడ్డి బడ్జెట్ సమావేశాల్లో చర్చించాలన్నారు. తెలంగాణ ప్రజల న్యాయమైన డిమాండ్లు విస్మరించడం తగదన్నారు. కేంద్ర ప్రయోజిత పథకాల్లో కేంద్ర వాటా 90శాతం ఉండే విధంగా పునరుద్ధరించాలని మంత్రి పొన్నం లేఖలో కేంద్ర మంత్రులను కోరారు.

## కేంద్ర కేబినెట్ సమావేశం.. ప్రభుత్వ నిర్ణయాలు ఇవీ



హైదరాబాద్, **వాస్తవ తెలంగాణ న్యూస్:** తాజాగా జరిగిన కేబినెట్ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. మౌలిక సదుపాయాల కల్పనకు రూ.8.8 లక్షల కోట్లు కేటాయిస్తూ కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఇక జల్ జీవన్ మిషన్ పొడింపు కోసం మరో రూ.8.7 లక్షల కోట్లను కేటాయించింది. ముధురై ఎయిర్ పోర్టును అంతర్జాతీయ విమానా శ్రయంగా ప్రకటించేందుకు కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇక సంత్రాగచ్చి-ఖరగ్‌పూర్ మధ్య రూ.2,905 కోట్లతో నాలుగు లైన్ల రహదారి, రూ.3,839 కోట్లతో బద్నావర్-థాండియా-తిమర్వానీ మధ్య 5 లైన్ల రహదారి నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపింది. రూ.3,631 కోట్లతో జెవార్ విమానాశ్రయం-ఫరీదాబాద్ సెక్షన్‌ను కలిపే 6 లైన్ల ఎలివేటెడ్ రోడ్డు నిర్మాణానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.

# రైతులపై కేసులు నమోదు చేస్తే తీవ్ర పరిణామాలు.. బండి సంజయ్ హెచ్చరిక

(మొదటిపేజీ తరువాయి)

రంగనాయక్ సాగర్ నుంచి పెద్దలింగాపూర్, తంగళ్లపల్లి మండలానికి నీళ్లిచ్చే కాలువ పనులను ఎందుకు పూర్తి చేయడం లేదని కేంద్రమంత్రి ప్రశ్నించారు. రూ.3 కోట్ల నిధులు విడుదలయ్యాయని స్థానిక ఎమ్మెల్యే ప్రకటించి ఏడాది దాటినా పనులు ఎందుకు ప్రారంభించలేదని అడిగారు. కాలువ పనులు పూర్తి చేసి ఉంటే 9,500 ఎకరాలకు సాగునీరు అందేదని ఆయన స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నన్నాళ్లు రంగనాయక్ సాగర్ ద్వారా సిరిసిల్ల జిల్లాకు నీరివ్వని కేటీఆర్ రైతు ద్రోహి అని బండి సంజయ్ ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకుల వైఫల్యాల వల్ల రైతులు వరుసగా పంటలు నష్టపోతున్నారని కేంద్రమంత్రి అన్నారు. తక్షణమే పనులు ప్రారంభించకపోతే ఆయా ప్రాంత రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. న్యాయం చేయాలని అడిగిన రైతులను అరెస్ట్ చేయడం అన్యాయమన్నారు. రైతులకు సంఘీభావం తెలిపిన బీజేపీ జిల్లా అధ్యక్షులు గోపీ సహా పార్టీ నాయకులను స్టేషన్‌కు తరలించడం అక్రమమని కేంద్రమంత్రి తీవ్రంగా మండిపడ్డారు. రైతులపై కేసులు నమోదు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. తక్షణమే రైతులను, బీజేపీ నేతలను బేషరతుగా విడుదల చేయాలన్నారు. రంగనాయక్ సాగర్ 11వ ప్యాకేజీ నుంచి ఎల్ఎం 4, ఎల్ఎం 6 ద్వారా కాలువ పనులను పూర్తి చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు.

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం



**వాస్తవ తెలంగాణ న్యూస్:**మార్చి 10 సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు ప్రతినిధి 9. వ తేదీన సోమవారం సంగారెడ్డి జిల్లా విద్యుత్ శాఖ బీసీ సంక్షేమ సంఘం ద్వారా వారి శాఖ లో వివిధ రకాల స్థాయిలలో పని చేస్తున్న మహిళలను అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వారిని ఘనంగా సత్కరించారు... ఇట్టి కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక అవార్డు2025 ఉత్తమ ఉపాధ్యాయుని గ్రహీత శ్రీమతి వాకిట శ్రీదేవిని ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు. ఈ సందర్భంలో మహిళలు అంతాక్షరి సరదాగా ఆడుతూ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు విద్యుత్ శాఖలో పనిచేస్తున్న మహిళలకు సరియైన అవసరాలు ఏర్పాటు చేయాలని క్యాంటీన్ పరిస్థితిని బాగు చేయాలని, చంటి పిల్లల తల్లులకు రెస్ట్ రూమ్ ఏర్పాటు చేయాలని అధ్యక్షులు దత్తాత్రేయ గారు పై అధికారులకు మెమరండం ఇవ్వడం జరిగింది.... శ్రీమతి వాకిట శ్రీదేవి మాట్లాడుతూ 1908 లో జరిగిన మహిళా ఉద్యమం/ శ్రామిక ఉద్యమం 2026 లో మహిళల అవే సమస్యలు ఎదుర్కొంటున్న సందర్భంలో నిజంగా మహిళలకి స్వేచ్ఛ, సమానత్వం, 10% మాత్రమే వచ్చిందని ఇంకా మహిళ రాజకీయ, ఆర్థిక, సామాజిక స్వావలంబన కోసం ప్రయత్నించాలని ప్రతి మహిళ తనకు నచ్చిన పనులు చేయడానికి కుటుంబం అంగీకరించాలని, మహిళను కుటుంబం ఆనందంగా ఉంచేందుకు ప్రయత్నించాలని మహిళ అభివృద్ధికి పాటుపడాలని కోరారు...

## ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి ప్రభుత్వ పథకాలను వివరించడమే లక్ష్యం

### 99 రోజుల యాక్షన్ ప్లాన్ కు ప్రత్యేక లోగో జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్

**వాస్తవ తెలంగాణ న్యూస్:**నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 10): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలని ప్రభుత్వ పథకాలను వివరించడమే లక్ష్యంగా పనిచేయాలని 99 రోజుల యాక్షన్ ప్లాన్ కు ప్రత్యేక లోగో ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆహ్వానం మేరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పేరిట చేపటనున్న 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా ప్రజా ప్రజా






పాలన ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి చేరవేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ కోరారు. ఈ కార్యక్రమం పై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అచ్చంపేట పట్టణంలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం 03 వ వార్డ్ హిందూ స్మశాన వాటిక లో తుమ్మ చెట్లను. పిచ్చి చెట్లను తొలగించే కార్యక్రమం నిర్వహించారు. అచ్చంపేట పట్టణంలోని మున్సిపల్ కౌన్సిలర్లతో వివిధ వార్డులలో పరిశీలించి స్థానిక సమస్యలపై డ్రైనేజ్ సమస్య వాటర్ సమస్య విద్యుత్ సమస్య అంతరాయం లేకుండా చూడాలని కోరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు మున్సిపల్ కమిషనర్ మురళి, మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు ఆకుల లావణ్య వెంకటేష్. సోమ్లా నాయక్. తగరం శ్రీను. బాబా .పార్టీ నాయకులు చంద్రమోహన్ భగత్ సింగ్, 02 వ వార్డ్ ఇంచార్జి లాలు యాదవ్. సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన రామారెడ్డి ఎం పీ ఓ



**వాస్తవ తెలంగాణ న్యూస్:**రామారెడ్డి మండల ప్రతినిధి అన్నారం గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలించిన ఎంపీ ఓ తిరుపతిరెడ్డి. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజులకే పేదలకు సొంతింటి కల నెరవేర్చడంలో భాగంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగింది. మంజూరు చేసిన ఇళ్లను ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షిస్తూ ఇంటి నిర్మాణాలు పూర్తి చేయాలని సూచనలు చేస్తున్నారు ఇందులో భాగంగా ఈరోజు అన్నారం గ్రామంలో ఎం పి ఓ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమం గ్రామ పంచాయతీ కార్యదర్శి సాగర్ గౌడ్. సర్పంచ్ లత శ్రీనివాస్ ఉప సర్పంచ్ దయానంద్ లు ఉన్నారు.

# కాలుష్యరహిత నగరంగా మారుద్దాం

### మూడు కమిషనరేట్‌ల ఏర్పాటుతో మీకు చేరువగా అధికారులు

### సమన్వయంతో పనులు చేయించుకునే బాధ్యత మీది : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి




కూకట్ పల్లి :**వాస్తవ తెలంగాణ న్యూస్:** నగరాన్ని కాలుష్య రహిత నగరంగా మారుద్దామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా ఆధ్వర్యంలో రూ.20కోట్లు వెచ్చించి హైదరాబాద్ కూకట్‌పల్లిలోని నల్ల చెరువును సుందరీకరించి అభివృద్ధి చేశారు. ఈ మేరకు సోమవారం స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, పీఏసీ చైర్మెన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, హైడ్రా కమిషనర్ రంగనాథ్, సీఎంసీ కమిషనర్ శ్రీ జనతో కలిసి సీఎం చెరువును ప్రారంభించారు. ముందుగా చెరువు వద్ద పూజ చేసి గంగా హారతి ఇచ్చారు. అనంతరం నల్ల చెరువు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. 'చెరువులను పునరుద్దరించుకుందాం- వరదల నుంచి కాపాడుకుందాం' అని పిలుపునిచ్చారు. చిన్న వర్షాలకు ఇండ్లలోకి వరదలు వచ్చి విలువైన వస్తువులు నష్టపోయిన కుటుంబాల బాధలు చూశానని, ఇక ముందు అలాంటివి జరగకుండా ఉండేందుకు చెరువులను పునరుద్ధరించుకుందామని అన్నారు. రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా ఏ పార్టీ ఎమ్మెల్యే నియోజకవర్గం అభివృద్ధికి అయినా నిధులు మంజూరు చేస్తానని తెలిపారు. ఎవరెన్ని విమర్శలు చేసినా, తీవ్ర ఆరోపణలు చేసినా ప్రజా క్షేమానికి, అభివృద్ధి కోసం హైడ్రా ప్రారంభించామని చెప్పారు. తనకు ఎలాంటి దురుద్దేశం లేదు కాబట్టి ఎవరెన్ని తిట్లు తిట్టినా భరించానని, ఇక్కడ చేసిన అభివృద్ధి చూసి, ఇక్కడి ప్రజలు చిరునవ్వు చూస్తే తనను తిట్టిన తిట్లని మరిచిపోతున్నానని అన్నారు. రోడ్ల విస్తరణలో కొందరికి నష్టం కలిగినా, ఎవరైనా నిర్వాసితులుగా మారినా వారి వివరాలు సేకరిస్తే వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కేటాయిస్తామని, భూములు నష్టపోయిన వారికి టీడీఆర్ ఇస్తామని తెలిపారు. కోటీ ముప్పై నాలుగు లక్షల జనాభా ఉన్న నగరాన్ని గొప్ప నగరంగా మార్చేవడానికి మూడు కమిషనరేట్‌లుగా ఏర్పాటు చేసుకొని అధికారులను ప్రజలకు మరింత చేరువ చేసినట్టు తెలిపారు. వారిని సమన్వయం చేసుకుని పనులు చేయించుకునే బాధ్యత మీదేనని అన్నారు. రాజకీయంగా తాను కష్టకాలంలో ఉండగా ఆదుకున్నది మీరేనని, మీ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం తన బాధ్యత అని తెలిపారు. డిల్లీలో కాలుష్యం కారణంగా సెలవులు ప్రకటిస్తున్నారని, మన హైదరాబాద్ నగరం సురక్షితమైనదని, కాలుష్య రహిత నగరంగా అభివృద్ధి చేసుకుందామని అన్నారు. మూసీ ప్రక్షాళన చేసి పునరుద్ధరణ చేసుకుందామని తెలిపారు. నల్ల చెరువు అభివద్ధి చేసినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు : ఎమ్మెల్యే మాధవరం కష్ణారావు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ.. తాను పుట్టిన ఊరులో ఉన్న నల్ల చెరువు అభివృద్ధి చేసుకోవడం సంతోషంగా ఉందని, నల్ల చెరువు అభివృద్ధి చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి, హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు ధన్యవాదాలు తెలిపారు. అలాగే ముల్లకత్వ చెరువు, బోయిన్ చెరువులు సైతం అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేయాలని, ట్రక్ పార్క్‌లో క్రికెట్ స్టేడియం ఏర్పాటు చేయాలని కోరారు.


# జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

### భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 129వ, వర్ధంతి

**వాస్తవ తెలంగాణ న్యూస్:** సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 10. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ఉదయం 9 గంటలకు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చలమల్ల నర్సింహ గారి ఆధ్వర్యంలో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 129 వ, వర్ధంతి సందర్భంగా వారీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ పూలే విగ్రహ దాత, బిజెపి రాష్ట్ర నాయకులు జుట్టుకొండ సత్యనారాయణ, టిఆర్ఎస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, ప్రముఖ న్యాయవాది మాజీ కౌన్సిలర్ వుర గాయత్రి గార్లు విచ్చేసి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు అయిన సావిత్రిబాయి పూలే భారతదేశ మహిళల హక్కుల కొరకు మహిళల సాధికారిత కొరకు చదివే మార్గమని చదివితేనే జీవితంలో వెలుగు వస్తుందని భావించి 150 సంవత్సరాల క్రితమే వర్ణ వివక్ష ఉన్న రోజుల్లో తను చదువుకోవడమే కాకుండా తన చదువును ఇతరులకు పంచాలని దూర దృష్టితో ఆలోచన చేసి తన భర్త జ్యోతిరావు పూలే వద్ద విద్యను నేర్చుకొని పులే సహకారంతో సొంతంగా పాఠశాలను, హాస్టల్లో నెలకొల్పి పురుషాధిక్యత రోజుల్లో ఎన్నోవ్యయ ప్రయాసలకు ఓర్చుకొని మొక్కవోని ధైర్యంతో స్త్రీలకు విద్యను అందించిన గొప్ప మహా నాయకురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు, విద్యా లేకపోవడం వల్లనే భారతదేశాన్ని ఇతరులు ఆక్రమించడానికి అవకాశం వచ్చిందని, మనిషి తనకు తాను తెలుసుకోవడానికి విద్య మూలమని భావించి పులే తన భార్యకు విద్యను నేర్పించి ఈ దేశంలో సావిత్రిబాయి పూలేనా మొదటి మహిళా ఉపాధ్యాయురాలు చేసినాడు అని అన్నారు. మహిళల విజ్ఞానానికి, అభివృద్ధికి తన జీవితాన్ని ధారబోసిన గొప్ప సంఘ సేవకురాలు, సంఘసంస్కర్త, సావిత్రిబాయి అని, వారి యొక్క స్ఫూర్తిని నేటి మహిళలు ఆదర్శంగా తీసుకొని ముందుకు పోవాలని కోరారు. భారతదేశం బ్రిటిష్ వారి పాలనలో ఉన్న 170 సంవత్సరాల క్రితమే బడుగు బలహీన వర్గాలకు స్వేచ్ఛ వాక్ స్వాతంత్రం లేని, పురుషాధిక్యత ఉన్న సమయంలో బడుగు బలహీన వర్గాల పురుషులను అగ్రవర్ణాలు చదువుకు దూరంగా ఉంచిన రోజుల్లో ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు అని పులే భావించి కుటుంబంలోని స్త్రీలు విద్య నేర్చుకుంటే తన సంతానం విద్యావంతులవుతారు తద్వారా కుటుంబం, గ్రామము రాష్ట్రము దేశం అభివృద్ధి చెందుతుందని భావించి పులే తన భార్యకు విద్యను నేర్పించడం జరిగింది అని అన్నారు, సావిత్రిబాయి పూలే పాఠశాలకు వెళ్తుంటే అగ్రవర్ణాలవారు వారిపై పేడతో రాళ్లతో కొట్టడం జరిగింది. అయినా కానీ తను ఒక్క ఓని ధైర్యంతో స్కూలుకు వెళ్లే సమయంలో ఇంటి వద్ద నుండి బ్యాగులో అదనంగా ఇంకొక చీరను తీసుకెళ్లి పేడ కొట్టిన దుస్తులను పాఠశాలకు వెళ్లిన తర్వాత మార్చుకొని స్త్రీలకు విద్యను అందించిన గొప్ప నారీమణి అని అన్నారు. విద్యనే కాకుండా సామాజిక రుక్మాతలను రూపుమాపడానికి బాల్య వివాహాలను, సతీసహగమనాన్ని, అంటరానితనాన్ని, వరకట్నాన్ని, అరికట్టడం జరిగింది. వితంతువులకు పునర్వివాహాలను జరిపించినారు. అంతేకాకుండా తను సంతానాన్ని కనడం వల్ల స్వార్థం పెరుగుతుందని సమాజానికి సేవ చేయలేమని భావించి సంతానాన్ని కనకుండా బీద బ్రాహ్మణ బాలుడు యశ్వంత్ పెంచుకోవడం జరిగింది సావిత్రిబాయి త్యాగశీలతను మనందరం స్మరించు కొవాలన్నారు. అంతేకాకుండా సొంతంగా వైద్యశాలలు నెలకొల్పి ప్లేగు వ్యాధిగ్రస్తులకు వైద్యాన్ని అందించి వ్యాధిగ్రస్తులను తన ఇంట్లో ఉంచుకొని వారికి భోజనాన్ని అందించి కంటికి రెప్పలాగా నిరంతరం తన తుది శ్వాస వరకు సేవలు చేసి అదే ప్లేగు వ్యాధితో మరణించడం జరిగింది. వారి యొక్క త్యాగాన్ని పోరాటాన్ని సేవా తత్వాన్ని స్ఫూర్తిగా తీసుకొని వారి ఆశయ సాధన కొరకు మనమందరం కృషి చేయాలని, అప్పుడే వారికి మనం ఘనమైన నివాళిలు అర్పించిన వారమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో భూపతి నారాయణ గౌడ్, నిద్ర సంపత్ నాయుడు, చిలువేరు నరసింహారావు, కందాల భాస్కర్, గుండు కల్పన, పోతరాజు నరసయ్య, సముద్రాల రాంబాబు, బత్తుల దశరథ, మిట్ట కోల యుగంధర్, తండు సతీష్ గౌడ్, బడుగు లక్ష్మీనారాయణ, భీమన్న పెల్లి వెంకటేశ్వర్లు, దోరపల్లి రవి,బైరు విజయ్ కృష్ణ, బండ పెల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## మల్లారెడ్డి దంపతుల గోల్డెన్ జూబ్లీ వేడుకలు: కొర్రెముల వేదికగా 'మల్లారెడ్డి ప్రీమియర్ లీగ్' అట్టహాసంగా ప్రారంభం



**వాస్తవ తెలంగాణ న్యూస్:** ఘట్ కేసర్ ప్రతినిధి / మార్చి 10: మేడ్చల్ శాసనసభ్యులు, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి – కల్పన దంపతుల 50వ వివాహ వార్షికోత్సవం (గోల్డెన్ జూబ్లీ) సందర్భంగా జిల్లాలో క్రీడా సందడి నెలకొంది. ఈ వేడుకలను పురస్కరించుకొని బిఆర్ఎస్ సీనియర్ యువ నాయకులు సామల సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ ఘట్కేసర్ సర్కిల్ పరిధిలోని పోచారం 8వ డివిజన్, కొర్రెముల వెంకటాద్రి కాలనీ సెంట్రల్ క్రికెట్ గ్రౌండ్ వద్ద ఏర్పాటు చేసిన భారీ క్రికెట్ టోర్నమెంట్‌ను బిఆర్ఎస్ యువనేత చామకూర భద్రారెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్‌కు ముఖ్యఅతిథిగా హాజరైన మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మన్ సిహెచ్ భద్రారెడ్డి స్వయంగా బ్యాటింగ్ చేసి క్రీడాకారుల్లో నూతనోత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మాజీ మంత్రి మల్లారెడ్డికి యువత అన్నా, క్రీడలన్నా ఎంతో మక్కువని, వారిని ఎప్పుడూ ఉత్సాహపరుస్తూ ప్రోత్సహించడమే ఆయన నైజమని పేర్కొన్నారు. తండ్రిగారి 50వ వివాహ వసంతం వేళ ఆయనకు ఇష్టమైన క్రీడల ద్వారా ఈ వేడుకను నిర్వహించాలని తలపెట్టిన సామల సందీప్ రెడ్డిని భద్రారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పోచారం, ఘట్కేసర్, బోడుప్పల్, పీర్జాదిగూడ మరియు మేడిపల్లి ప్రాంతాలకు చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో స్టేషనరీ కిట్ల పంపిణీ



**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** తన నిరంతర దాతృత్వ కార్యక్రమాలు, సమాజాభివృద్ధికి నిబద్ధతలో భాగంగా, హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇటీవల రుద్రారంలోని ప్రాథమిక పాఠశాలలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచిత స్టేషనరీ కిట్లను పంపిణీ చేసింది.గీతం విద్యార్థులు ఈ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. బాల అభ్యాసకుల విద్యా ప్రయాణానికి మద్దతు ఇవ్వడం, విద్యపై వారి ఆసక్తిని ప్రోత్సహించడం లక్ష్యంగా విద్యార్థులు వారికి అవసరమైన స్టేషనరీ సెట్లతో పాటు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు.గీతం హైదరాబాదు రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఎస్టేట్ అధికారి డీవీఏ మోహన్ మార్గదర్శనం, పర్యవేక్షణలో 2013 నుంచి సంగారెడ్డి జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచిత స్టేషనరీ కిట్లు, ఇతరత్రా విద్యా సహాయం చేస్తున్నారు.ఈ కిట్లను అందుకున్న పాఠశాల బాలలు ఎంతో ఆనందాన్ని, ఉత్సాహాన్ని వ్యక్తపరుస్తూ, ఫోటోలకు పోజులిచ్చారు. గీతం, అందులోని విద్యార్థులు ప్రదర్శించిన దాతృత్వం, సామాజిక బాధ్యతను ఆయా పాఠశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు అభినందించారు. వీడీసీ కోచ్ పార్థసారథి, ఇతర విద్యార్థి వాలంటీర్లతో కలిసి ఈ పంపిణీ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా, తన చుట్టుపక్కల సమాజాలలో విద్యను పెంపొందించడానికి, బాలల మనస్సులను శక్తివంతం చేయడానికి గీతం తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తూనే ఉంది.



## మల్లికార్జున్ నగర్‌లో శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ 11వ వార్షికోత్సవం

**అర్సీపూర్,వాస్తవ తెలంగాణ న్యూస్:**రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని మల్లికార్జున్ నగర్ కాలనీలో గల శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో 11వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య యాదవ్ కూడా ఆలయానికి విచ్చేసి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. భగవంతుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆదర్శ్ రెడ్డి ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు సత్యనారాయణ, జనరల్ సెక్రటరీ నరసింహారెడ్డి, చైర్మన్ విక్రమ్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, వెంకటస్వామి, రాజేశం, కృష్ణమూర్తి, వి.ఆర్.ఎల్.ఎన్ మూర్తి, అశోక్ సింగ్, శ్రీలత, కమిటీ సభ్యులు, భక్తులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## ముస్లిం సోదరులకు అండగా కాంగ్రెస్ ఘనంగా రంజాన్ కానుకల పంపిణీ

**రామన్నగారి రాఘవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా**

**1000 మంది ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా కిట్ల అందజేత**





**మేడ్చల్,వాస్తవ తెలంగాణ న్యూస్:** రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని మేడ్చల్ నియోజకవర్గంలోని ముస్లిం సోదరులకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలిచింది. మేడ్చల్ సర్కిల్ పరిధిలో ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా (కానుకల) పంపిణీ కార్యక్రమం మంగళవారం అత్యంత ఘనంగా జరిగింది. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, ముస్లిం సోదరులకు కిట్లను అందజేసి పంపిణీని ప్రారంభించారు. సేవా దృక్పథంతో రామన్నగారి రాఘవేందర్ గౌడ్ కృషి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రామన్నగారి రాఘవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమం నిర్వహించబడింది. పండుగ పూట పేద ముస్లిం కుటుంబాలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 1000 మందికి పైగా ముస్లిం కుటుంబాలకు ఈ రంజాన్ కానుకలను పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

## మహిళల పురోగతే దేశ అభివృద్ధికి బాట

- మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలి
- మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్
- గుమ్మడిదలలో మహిళా దినోత్సవ వేడుకలు
- హాజరైన అధికారులు, వార్డు కౌన్సిలర్లు





**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:**మహిళల పురోగతే దేశ అభివృద్ధికి బాట అని, మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ పేర్కొన్నారు. గుమ్మడిదల మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ పరమేశం ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహిళా అధికారులు, మహిళా వార్డు కౌన్సిలర్లు, మహిళా సిబ్బంది, స్థానిక మహిళలను సన్మానించారు. ఈ సందర్భంగా కుమార్ గౌడ్ మాట్లాడుతూ కుటుంబం నుంచి సమాజ నిర్మాణం వరకు మహిళల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. ప్రస్తుతం మహిళలు విద్య, ఉద్యోగాలు, వ్యాపారం, రాజకీయాలు తదితర రంగాల్లో ముందంజలో నిలుస్తూ సమాజ అభివృద్ధికి తోడ్పడుతున్నారని పేర్కొన్నారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా సమాజం మరింత అభివృద్ధి దిశగా సాగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ దశరథ్, ఎంపీడీవో ఉమాదేవి, ఎస్ఐ లక్ష్మీ కాంత్ రెడ్డి, వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య గోవర్ధన్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు సారెడ్డిగారి పద్మ, తుపాకుల రాధిక, మద్ది సోని, షేక్ గౌసియా, ఆకుల మాధవి, కత్తుల రమేష్, పొన్నాల ప్రమీల, గిద్దె విజయలక్ష్మి, చప్పటి పద్మ వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు నాయకులు మహిళలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రమైన రాయికోడ్ లో బిఆర్ఎస్ నాయకులు మొట్లకుంట సంగమేశ్వర్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఈఫ్తార్ విందు





**రాయికోడ్ వాస్తవ తెలంగాణ న్యూస్ //** సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం మండల కేంద్రమైన రాయికోడ్ లో బి ఆర్ఎస్ నాయకులు మోట్లకుంట సంగమేశ్వర్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో భిన్నత్వంలో ఏకత్వంగా ఈ పండుగలు జరుపుకోవాలని అన్నారు. కులమతాలకు అతీతంగా కలిసిమెలిసి ఉండడం ముఖ్య ఉద్దేశంతో ఇఫ్తార్ విందు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో రంజాన్ మాసాన్ని ఉపవాస దీక్షలో పాల్గొంటూ శాంతియుతంగా రంజాన్ నిర్వహించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చేవెళ్ల విఠల్, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కొల్లూరు శంకర్, మాజీవరం వైస్ చైర్మన్ తుకారాం, గ్రామ ఉప సర్పంచ్ శివకుమార్, నాయకులు శంకర్ సెట్ ,విట్టల్ రావు కులకర్ణి, గ్రామ పార్టీ అధ్యక్షులు మల్లేశం,వార్డు మెంబర్లు ఆబేద్ అలీ,నర్సింలు, రాజు , రవి,నర్సింలు, సిద్దు స్వామి,మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## పక్కగా భూ హక్కులకోసం రీసర్వే జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు)** పక్కగా భూ హక్కుల కోసం రీ సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ వివరించారు. మంగళవారం రామాయంపేట మండలంలోని అక్కన్నపేట గ్రామంలో నిర్వహించిన భూభారతి రీ సర్వే అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. 100 సంవత్సరాల పూర్వం నిజాం ప్రభుత్వం 35 నుంచి 40 సంవత్సరాల మధ్య కష్టపడి పనిచేసి భూమి నక్ష ను రూపొందించడం జరిగిందన్నారు. అప్పటినుంచి కొన్ని గ్రామాల్లో భూనక్షల్లో సమస్యల తలెత్తయన్నారు. వాటిని పరిశీలించి పరిష్కరించేందుకే భూ రీ సర్వే కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేసి ప్రతి భూ కమతానికి ఆన్లైన్ డిజిటలైజేషన్లో పొంద పరుస్తామన్నారు. ఏలాంటి భూ వివాదాలు లేకుండా చేసి,భూమికి భూధార్ ను అందించడం జరుగుతుందన్నారు. భూమి ప్రతి రైతుకు ఒక సెంటిమెంట్ అని ,భూమికోసం రైతులు పరితపిస్తూఉంటారన్నారు. భూ సమస్యలు లేకుండా చేయడమే దీని ఉద్దేశం అన్నారు.జిల్లాలో 24 గ్రామాల్లో భూ రిసర్వే ను శాస్త్రీయంగా నిర్వహించి రైతుల భూ హక్కులను పరిరక్షిస్థామన్నారు. భూ రిసర్వే అనంతరం విదేశాల్లో ఉన్న వాళ్ళు సైతం పక్కగా వారి భూమిని పరిశీలించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డిఓ రమాదేవి,ఎ .డి ల్యాండ్ సర్వే కిషన్, డి.పి ఆర్ ఓ రామచంద్ర రాజు,తహసిల్దార్ రజనీ,ఎంపీడీవో గ్రామ సర్పంచ్ యాదగిరి, ఉప సర్పంచ్ ప్రసాద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన జీవన విధానం అలవర్చుకోవాలి

- మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్
- ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 5కే రన్



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:**ఆరోగ్యకరమైన జీవన విధానం అలవర్చుకోవడం ద్వారా ప్రజలు ఆరోగ్యంగా ఉండగలరని మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ తెలిపారు. ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలో మంగళవారం ఉదయం 5కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.మున్సిపల్ కమిషనర్ దశరథ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ హాజరయ్యారు. గుమ్మడిదల మున్సిపాలిటీ కార్యాలయం నుంచి ప్రారంభమైన 5కే రన్ బొంతపల్లి కమాన్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా కుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలు రోజువారీ జీవితంలో నడక, వ్యాయామం వంటి అలవాట్లు అలవరుచుకుంటే ఆరోగ్య సమస్యలు దూరమవుతాయని తెలిపారు. శారీరక దృఢత్వం కోసం ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని సూచించారు.ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ఉపయోగపడుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా యువత ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టి క్రీడలు, వ్యాయామం వంటి కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా జెడి శ్రీనివాసరావు, వార్డ్ కౌన్సిలర్ మూడుచింతల నరేందర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు అధికారులు వివిధ పార్టీల నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ రామాంజనేయులు మరణం బాధాకరం

## సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....**జగతగిరిగుట్ట శాఖ సిపిఐ నాయకులు కామ్రేడ్ రామాంజనేయులు గుండెపోటుతో మరణించడం వల్ల నేడు వారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి,వారి కుటుంబానికి సానుభూతి ని ప్రకటించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామాంజనేయులు సిపిఐ పార్టీ ఇచ్చే అన్ని పిలుపులో స్వచ్ఛందంగా పాల్గొని జయప్రదం కొరకు పనిచేసాడని,దుర్గయ్య మరణం రోజున చాలా బాధపడి ఇలాంటివి భవిష్యత్తులో జరుగోద్దని అభిప్రాయం వ్యక్తం చేసిన కొద్దిరోజుల్లోనే తమ నుండి దూరం కావడం బాధాకరమని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి స్వామి, సహాయ కార్యదర్శులు రాములు,హరినాథ్ రావ్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్,ప్రజానాట్యమండలి అధ్యక్షులు బాబు,సిపిఐ నాయకులు బక్కరి మల్లేష్, ఇమామ్,నర్సింహా,చారి,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రాయికోడ్ ముస్లిం సోదరులకు ఈఫ్తార్ విందు



**రాయికోడ్ వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన రాయికోడ్ లో గ్రామ సర్పంచ్ బాలమోల రాధా తుకారం ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఈఫ్తార్ విందు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలో భిన్నత్వంలో ఏకత్వంగా ఈ పండుగలు జరుపుకోవాలని అన్నారు. కులమతాలకు అతీతంగా కలిసిమెలిసి ఉండడం ముఖ్య ఉద్దేశంతో ఇఫ్తార్ విందు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో రంజాన్ మాసాన్ని ఉపవాస దీక్షలో పాల్గొంటూ శాంతియుతంగా రంజాన్ నిర్వహించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కొల్లూరు శంకర్, బి ఆర్ ఎస్ నాయకులు మోట్లకుంట సంగమేశ్వర్, నాయకులు శంకర్ సెట్ , వీరభద్రేశ్వర అనే కమిటీ మాజీ అధ్యక్షులు మానయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు మల్లేశం,నాయకులు సందీప్ స్వామి,వార్డు మెంబర్లు ఆబేద్ అలీ, బి ఆర్ ఎస్ నాయకులు విఠల్, సంఘున్న, మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి 12వ వార్షిక మహోత్సవంలో పాల్గొన్న నర్సారెడ్డి భూపతి రెడ్డి



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** మంగళవారం మెదక్ జిల్లా మనోహరాబాద్ శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ కమిటీ మరియు బైరి ప్రశాంత్ గౌడ్ ఆహ్వానం మేరకు రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి.ఈ సందర్భంగా భూపతి రెడ్డి మాట్లాడుతూ మనోహరాబాద్ గ్రామ ప్రజలకు రేణుక ఎల్లమ్మ తల్లి అనుగ్రహం, కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరు శ్రీనివాస్ రెడ్డి, కొంపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, పూర్ణచంద్రరావు, అంజి ముదిరాజ్ మరియు ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అన్నారం రైతుల కోసం అవసరమైతే ఆమరణ నిరాహార దీక్ష ఎమ్మెల్యే జిఎంఆర్..

## రియల్ ఎస్టేట్ ఏజెంట్ గా వ్యవహరిస్తున్న TGIIC, రాష్ట్ర ప్రభుత్వం..
## ఆరుగాలం పండే భూములను అగమాగం చేస్తున్నారు.
## అన్నారం సర్వే నంబర్ 261లో గజం భూమిని సైతం కోల్పోనివ్వం..
## తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ హయాంలో
## ప్రతి రైతుకు పాస్ బుక్కులు అందిస్తే.. నేడు అంగట్లో వేలం వేస్తున్నారు..
## పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని అన్నారం గ్రామ పరిధిలోగల సర్వేనెంబర్ 261 లోని 580 ఎకరాలలో ఆరుగాలం పంటలు పండి రైతన్నకు వెన్నుదన్నుగా నిలుస్తున్న పచ్చని భూములను నేడు రాష్ట్ర ప్రభుత్వం, సంస్థలు రియల్ ఎస్టేట్ ఏజెంట్లా వ్యవహరిస్తూ అంగట్లో కూరగాయల్లాగా అమ్మకాలు చేపడుతోందని.. రైతు వ్యతిరేక నిర్ణయాలను విరమించుకోకపోతే ఆమరణ నిరాహార దీక్ష సైతం చేపడుతామని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం ఉదయం స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులతో కలిసి అన్నారం పరిధిలోని సర్వే నంబర్ 261లో గల వ్యవసాయ భూములను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గత కొంతకాలంగా రాష్ట్ర ప్రభుత్వం భూ సేకరణ పేరుతో చేపడుతున్న ఆగడాలను రైతులు స్వయంగా ఎమ్మెల్యే జిఎంఆర్ కు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు గతంలో సర్వేనెంబర్ 261 లో వ్యవసాయ భూములకు సంబంధించిన 117 మంది రైతుల వివరాలను ప్రభుత్వ రికార్డుల్లో చేర్చడంతో పాటు పాస్ బుక్కులు సైతం అందించడం జరిగిందని తెలిపారు. నాటి నుండి నేటి వరకు ప్రతి రైతు తన కుటుంబంతో కలిసి కష్టపడుతూ పంటలు పండిస్తూ జీవనాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తో కలిసి రియల్ ఎస్టేట్ ఏజెంట్గా వ్యవహ రిస్తూ.. పేద, సన్నకారు, మధ్యతరగతి వ్యవసాయ భూములను పరిశ్రమలకు కేటాయిస్తున్నామన్న పేరుతో బడా కంపెనీలకు, రియల్ ఎస్టేట్ సంస్థలకు దారదత్తం చేస్తుందని విమర్శించారు. ఈ నేపథ్యం లోనే అన్నారం గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 261 లో గల 580 ఎకరాలను ప్రైవేటు పరిశ్రమలకు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అప్పనంగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గత కొంతకాలంగా ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. ప్రజా అవసరాల కోసం రైతులను ఒప్పించి.. మెరుగైన నష్టపరిహారం అందించి తీసుకోవడం దేశవ్యాప్తంగా జరుగుతుందని.. తెలంగాణ రాష్ట్రంలో మాత్రం రియల్ ఎస్టేట్ వ్యాపారుల కోసం రైతులను బెదిరించి అక్రమంగా.. అన్యాయంగా పచ్చని పంట భూములను లాక్కుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నారం భూముల విషయంలో ప్రభుత్వం వెనక్కి తగ్గకపోతే.. వేలాది మంది రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు సెక్రటేరియట్ ను ముట్టడించడంతోపాటు ఆమరణ నిరాహార దీక్ష సైతం చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రైతులెవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. గజం భూమిని సైతం కోల్పోనివ్వమని భరోసా అందించారు.

# అభివృద్ధి కార్యక్రమాలను సమర్ధవంతంగా అమలు చేయడంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్





వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా మార్చి 12వ తేదీన నిర్వహించనున్న మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, వార్డు సభ్యుల శిక్షణా తరగతులకు సంబంధించి మినిట్ టు మినిట్ కార్యక్రమాన్ని సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశించారు.మంగళవారం హైదరాబాద్ నుండి సీఎస్ రామక్రిష్ణారావు అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ కు ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అన్ని శాఖల అధికారులతో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం, 12వ తేదీన నిర్వహించనున్న మున్సిపల్ ఛైర్మన్, సర్పంచులు, కౌన్సిలర్లు, వార్డు సభ్యుల శిక్షణా కార్యక్రమం నిర్వహణపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ ..ప్రజాపాలనను మరింత ప్రజలకు చేరువ చేయడానికి, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడానికి స్థానిక ప్రజాప్రతినిధులకు సమగ్ర అవగాహన కల్పించడం ముఖ్యమని తెలిపారు. అందుకు అనుగుణంగా మార్చి 12న నిర్వహించే శిక్షణా కార్యక్రమానికి సంబంధించి విభాగాల వారీగా మినిట్ టు మినిట్ ప్రోగ్రాం రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక అమలుపై సమీక్ష నిర్వహించారు. 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న పారిశుధ్య కార్యక్రమాలను ప్రతిరోజూ సమీక్షిస్తూ మున్సిపల్ అధికారులు, జిల్లా పంచాయతి అధికారుల నుండి రోజువారీ నివేదికలు అందించాలని సూచించారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడం, గ్రామాలు, పట్టణాల్లో శుభ్రత మరియు అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్,ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కూల్చిన చోటే 'అక్రమం' పునరావృతం!






**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం జవహర్ నాగర్ లో అక్రమ కట్టడాల విషయంలో అధికారులు అనుసరిస్తున్న తీరు 'ముందు కూల్చడం.. వెనుక నుంచి సహకరించడం' అన్నట్లుగా తయారైందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జవహర్ నగర్ పరిధిలో గతంలో ఆక్రమణగా గుర్తించి నేలమట్టం చేసిన చోటే.. తిరిగి నిర్మాణం ప్రారంభం కావడం కలకలం రేపుతోంది. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి రోడ్డు స్థలాన్ని ఆక్రమించినా, అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం వెనుక ఉన్న మర్మమేమిటో అర్థం కాక స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. అప్పట్లో హడావుడి.. ఇప్పుడు నిశ్శబ్దం జవహర్ నగర్ సర్వే నంబర్ 415లో రహదారిని ఆక్రమించి ఓ భవనాన్ని నిర్మిస్తున్నారని గతంలో ఫిర్యాదులు అందాయి. దీనిపై స్పందించిన రెవెన్యూ యంత్రాంగం గతేనేల ఫిబ్రవరి 17న క్షేత్రస్థాయి పరిశీలన జరిపింది. అది ఖచ్చితంగా ఆక్రమణేనని నిర్ధారించి, పోలీసు బందోబస్తు మధ్య జేసీబీలతో కూల్చివేసింది. ప్రభుత్వ భూములను, ప్రజా బాటలను ఆక్రమిస్తే ఉపేక్షించేది లేదని అప్పట్లో అధికారులు గంభీర ప్రకటనలు చేశారు. అయితే, ఆ కూల్చివేత కేవలం ప్రచారం కోసమేనా అన్న అనుమానాలు ఇప్పుడు బలపడుతున్నాయి. మళ్లీ మొదలైన నిర్మాణం కూల్చివేత జరిగి నెల రోజులు కూడా గడవక ముందే.. అదే ప్రదేశంలో తిరిగి నిర్మాణ పనులు ఊపందుకున్నాయి. రాత్రికి రాత్రే పునాదులు దాటి గోడలు లేస్తున్నాయి. ఒకసారి అక్రమమని తేల్చిన చోట మళ్లీ పనులు సాగుతున్నా మున్సిపల్, రెవెన్యూ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. సామాన్యులు చిన్నపాటి నిర్మాణం చేపట్టినా నిబంధనల పేరుతో వేధించే యంత్రాంగం.. బహిరంగంగా రహదారిని ఆక్రమిస్తున్నా ఎందుకు స్పందించడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని, ఈ నిర్మాణంపై సమగ్ర విచారణ జరపాలని స్థానికులు కోరుతున్నారు. బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవడంతో పాటు, ఆక్రమణలను శాశ్వతంగా అరికట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

# మేడ్చల్ లోని శ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ దేవి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** మేడ్చల్ శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ దేవి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు మంగళవారం ముఖ్యఅతిథిగా మాజీ శాసనసభ్యులు శ్రీశైలం గౌడ్ విచ్చేశారు. అనంతరం రెణుక ఎల్లమ్మ తల్లినిదర్శించుకున్నారు..... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు కృపా కటాక్షాలు, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు... అనంతరం అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ ని శాలువాతో సత్కరించి ఆ అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు... ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు స్థానిక గౌడ సంఘం సభ్యులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు భక్తులు పాల్గొన్నారు...



# పోచారంను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాంలక్ష్మారెడ్డి



**వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి రవికుమార్** పుల్కల్ మండల పరిధిలోని పోచారం గ్రామంను అభివృద్ధిలో మండలంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గ్రామంలో సుమారు 45 లక్షల భారీ నిధులతో గ్రామంలో అభివృద్ధి నులకు శంకుస్థాపన చేశారు. ప్రధానంగా గ్రామంలో సిసి రోడ్డు సమస్య పూర్తిగా తొలగిపోయేలా 25 లక్షల భారీ నిధులతో సిసి రోడ్డు పనులను చేపట్టనున్నారు. గత 15 ఏళ్లుగా గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు సరైన ప్రహరీ గోడ లేకపోవడంతో పశువులు, ఆకతాయిలతో పాఠశాల ప్రాంగణం అపరిశుభ్రంగా మారేది. ప్రస్తుతం పాఠశాల ప్రహరీ గోడ కోసం 10 లక్షల రూపాయలను కేటాయించి పాఠశాల అభివృద్ధికి పాటుపడుతున్నట్లు లక్ష్మారెడ్డి తెలిపారు. గ్రామంలోని డ్వాక్రా మహిళలు అందరూ ఓచోట కూర్చుని తమ కార్యకలాపాలు నిర్వహించుకునేలా ఉండేందుకు ప్రత్యేక భవనం కోసం 10 లక్షల రూపాయలతో పనులు ప్రారంభిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి కోసం తమ ప్రతిపాదనను వెంటనే అంగీకరించి, నిధులు మంజూరు చేస్తూ, గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా గారికి ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మారెడ్డి, గ్రామ సర్పంచ్ కొనదొడ్డి శ్రీశైలం తోపాటు గ్రామంలోని కాంగ్రెస్ నాయకులందరూ కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి సహకారంతో గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. గ్రామంలోని ప్రజలందరూ అభివృద్ధిలో భాగం అవ్వాలని, అభివృద్ధి పనులకు సహకారం అందించాలని ఆయన కోరారు. పార్టీలకు అతీతంగా అందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ ఈ కార్యక్రమంలో సందర్భంగా గ్రామ సర్పంచి కొనదొడ్డి శ్రీశైలం మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధిలో ముందు ఉంచేందుకు అహర్నిశలు ప్రయత్నిస్తానని తెలిపారు. గ్రామ ఉపసర్పంచ్ బండారి చంద్రమ్మ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటరెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాణిక్యం వార్డు నెంబర్ కిషన్ గౌడ్ మహేష్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి ఎత్తున పాల్గొన్నారు.


# గంజాయి అణిచివేత పై ఘట్కేసర్ ఎక్సైజ్ పోలీస్ ల ఉక్కుపాదం..

## పిర్జాదిగూడలో గంజాయి పట్టివేత: ఒకరి అరెస్టు...

**ఘట్కేసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పిర్జాదిగూడ-పర్వతా పూర్ రహదారిపై గంజాయి విక్రయిస్తున్న ఒక వ్యక్తిని ఎక్సైజ్ అధికారులు అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళ్తే: ఎస్టీఎఫ్ 'ఏ' టీం లీడర్ అంజిరెడ్డి నేతృత్వంలోని బృందం మంగళవారం పర్వతా పూర్ రోడ్డులో ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. ఈ తనిఖీల్లో కుమ్మరి గోపి అనే వ్యక్తి అనుమానా స్పదంగా కనిపించడంతో అతడిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా, అతని వద్ద 1.3 కేజీల గంజాయి లభ్యమైంది.దీనితో పాటు, ఈ అక్రమ విక్రయాల్లో సంబంధం ఉన్న మున్నా అనే మరో వ్యక్తిపై కూడా అధికారులు కేసు నమోదు చేశారు. స్వాధీనం చేసుకున్న గంజాయిని, నిందితుడిని తదుపరి విచారణ నిమిత్తం ఘట్కేసర్ ఎక్సైజ్ పోలీసులకు అప్పగించినట్లు అంజిరెడ్డి తెలిపారు. గంజాయి విక్రయదారులు మరియు రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా అధికారులు హెచ్చరించారు.



# కుత్బుల్లాపూర్ నియోజక వర్గనికి చెందిన దమ్ము భవాని కి 2 లక్షల యాభైవేల రూపాయల ఎల్ ఓ సి ని అందజేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** దమ్ము భవాని అనారోగ్యంతో పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.. రెండు రోజుల క్రితం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని కలిసి వైద్యాపరీక్షల నిమిత్తము ప్రభుత్వం తరుపున ఆర్థిక సహాయం చెయ్యాలని కోరడం జరిగింది.. మాజీ ఎమ్మెల్యే వెంటనే స్పందించి ఇంచార్జ్ మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్ళి 2.50 వేల ఎల్ ఓ సి మంజూరు చేపించడం జరిగింది.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలలో చికిత్స పొందినవారు, చికిత్స నిమిత్తము వైద్య సేవలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుంది కావున ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని కోరారు...ఈ కార్యక్రమంలో కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్, అరుణ్, లక్ష్మణ్, రంగా, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యానికి అండ...సీఎం సహాయనిధి : బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు...

## దాదాపు రూ. 8,25,000/- ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు పత్రాల అందజేత...




**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....**
మంగళవారం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన పలువురు లబ్ధిదారులు ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా వెంటనే స్పందించిన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి దాదాపు రూ. 8,25,000/- రూపాయలను మంజూరు చేయించగా మంగళవారం ఆయా డివిజన్లకు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పేద మరియు మధ్యతరగతి కుటుంబాలు సీఎం రిలీఫ్ ఫండ్. జవీ=ఖీ సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

**జగద్గిరిగుట్ట డివిజన్....**
126 - జగద్గిరిగుట్ట డివిజన్ మద్దూర్ నగర్ కు చెందిన లబ్ధిదారులు బేబీ సిద్రా మహేక్ తండ్రి మహమ్మద్ షకీల్..... మంజూరు : రూ. 6.00 (ఆరు లక్షలు)

**సుభాష్ నగర్ డివిజన్...**
130 - సుభాష్ నగర్ డివిజన్ సూరారం రాజీవ్ గృహకల్ప కు చెందిన లబ్ధిదారులు కొలు పూరి సాయి గిరిజ తండ్రి కె.రమేష్ రాజు...మంజూరు : రూ. 1.50 (లక్ష యాభై వేల రూపాయలు)

**కుత్బుల్లాపూర్ డివిజన్...**
131 - కుత్బుల్లాపూర్ డివిజన్ ఎన్టీఆర్ నగర్ కు చెందిన లబ్ధిదారులు బాణాల ప్రమీల భర్త ప్రమీల రాం కుమార్.... మంజూరు: రూ. 75,000/- ( డెబ్బై ఐదు వేల రూపాయలు)
ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జగన్, సురేష్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు నల్ల వేణు, ముంతాజ్అలీ, గుబ్బల లక్ష్మీనారాయణ, కిషోర్ చారి, సదానంద్ చారి, మహమ్మద్ ఆజం, మెట్ల శ్రీను, బొంబాయి శ్రీను, ఎండి. నసీరుద్దీన్, నాగరాజు, కళ్ళెం శ్రీనివాస్, విజయ్, వెంకట్ రెడ్డి, ఆంజనేయులు, రమణా రెడ్డి, వెంకటేష్, రాకేష్ జలిగం, నర్సింహా రెడ్డి, జయం చారి మరియు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాల పేరుతో నిరుద్యోగ యువతను మోసం చేసి లక్షల రూపాయలు దోచుకున్న మోసగాళ్ల గ్యాంగ్ ను అరెస్టు చేసిన బాచుపల్లి పోలీసులు

**బాచుపల్లి, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...**ఉద్యోగాల పేరుతో నిరుద్యోగ యువతను మోసం చేసి లక్షల రూపాయలు దోచుకున్న మోసగాళ్ల గ్యాంగ్‌ను బాచుపల్లి పోలీసులు బట్టబయలు చేశారు. ప్రముఖ బహుళజాతి సంస్థల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి సుమారు 137 మంది నిరుద్యోగ యువత నుంచి దాదాపు 47 లక్షల 20 వేల రూపాయలు వసూలు చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ కేసులో ప్రధాన నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేయగా, మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నిజాంపేట్‌కు చెందిన కాసుల జగదీష్ (34) ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఫిబ్రవరి 14న బాచుపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన అజయ్ జక్కుల, శ్రావణి కొండాజీ, సద్గుణ్ సాధుల అనే ముగ్గురు కలిసి ఈ మోసానికి పాల్పడ్డట్లు విచారణలో తేలింది.

**ఉద్యోగాల పేరుతో వల**
నిందితులు ప్రముఖ ఐటీ కంపెనీల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి నిరుద్యోగులను వలలో వేసుకున్నారు. సిఫార్సు నియామక పద్ధతి ద్వారా ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి ఒక్కొక్కరి నుంచి 20 వేల నుంచి 90 వేల రూపాయల వరకు ప్లేస్‌మెంట్ ఫీజు పేరుతో వసూలు చేశారు. బాధితులను నమ్మించేందుకు వారి నుంచి డబ్బులు సేకరించి తన ఖాతాలో వేసుకుని నిందితులకు బదిలీ చేయాలని ఫిర్యాదుదారుడికి సూచించినట్లు పోలీసులు తెలిపారు. ఈ విధంగా బాధితుల నుంచి సేకరించిన మొత్తంగా 47 లక్షల 20 వేల రూపాయలను నిందితుల ఖాతాలకు బదిలీ చేసినట్లు దర్యాప్తులో బయటపడింది. మొత్తం 137 మంది నిరుద్యోగులను ఈ ముఠా మోసం చేసినట్లు పోలీసులు గుర్తించారు.



**నకిలీ ఆఫర్ లెటర్లతో మోసం**

మోసాన్ని కొనసాగించేందుకు "హాక్సెన్స్" అనే సంస్థ పేరుతో కొంతమంది బాధితులకు నకిలీ ఆఫర్ లెటర్లు కూడా ఇచ్చినట్లు పోలీసులు వెల్లడించారు. ఉద్యోగాలు రాకపోవడంతో బాధితులు డబ్బులు తిరిగి ఇవ్వాలని కోరగా నిందితులు స్పందించకుండా తప్పించుకున్నారని సమాచారం.

**ప్రధాన నిందితుడు అరెస్ట్**
ఈ కేసులో దర్యాప్తు చేపట్టిన బాచుపల్లి ఇన్స్పెక్టర్ ఎన్. సురేష్ ఆధ్వర్యంలోని బృందం జగిత్యాల జిల్లా కోరుట్లలో దాడి చేసి ప్రధాన నిందితుడు అజయ్ జక్కుల (34)ను మార్చి 9న అరెస్ట్ చేసింది. అనంతరం అతడిని కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం అతడిని న్యాయ పరిరక్షణకు పంపింది. ఇంకా పరారీలో ఉన్న శ్రావణి కొండాజీ, సద్గుణ్ సాధుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టుతున్నారు.

**ప్రజలకు పోలీసుల హెచ్చరిక**
ఉద్యోగాల పేరుతో భారీ మొత్తంలో డబ్బులు అడిగే మధ్యవర్తులను నమ్మవద్దని సైబరాబాద్ పోలీసులు ప్రజలకు హెచ్చరించారు. ఉద్యోగ అవకాశాలను సంబంధిత సంస్థల అధికారిక వెబ్‌సైట్లు లేదా అధికారిక మార్గాల ద్వారానే ధృవీకరించుకోవాలని సూచించారు.

# నూతనంగా ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులకు మరియు నూతనంగా ఎన్నుకోబడిన రాష్ట్ర, జిల్లా సంఘ నాయకులకు ఘన సన్మానం




**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ //** సంగారెడ్డి జిల్లా ఎరుకల సంఘం ఆధ్వర్యంలో ఇటీవల జిల్లాలో నూతనంగా ఎన్నుకోబడిన ఎరుకల కౌన్సిలర్లకు, సర్పంచులకు, వార్డ్ మెంబర్లకు సంగారెడ్డి జిల్లా బైపాస్ లో ఉన్న ఆయోగ భవనంలో జిల్లా సమావేశం ఏర్పాటు చేసి, ఎరుకల ప్రజా ప్రతినిధులైన కౌన్సిలర్ కిషన్ అన్నారం, కౌన్సిలర్ నర్సింలు సదాశివపేట్, కౌన్సిలర్ శ్రీకాంత్ కోహీర్ , మరియు సర్పంచ్ , వార్డ్ మెంబర్లకు సంఘ సభ్యులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం అనంతరం తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుతాడి రాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండ్లాపురం గోపాల్, రాష్ట్ర నలహాదారులు కెంపుల రాజు ఆధ్వర్యంలో నిమ్మల కిష్టయ్య గారిని తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మరియు జిల్లా ఇన్చార్జిగా ఎన్నుకొని ప్రశంస పత్రం అందజేయడం జరిగింది. అదేవిధంగా రాష్ట్ర కార్యదర్శిగా కెంపుల తుల్జారాం , జిల్లా ఉపాధ్యక్షులుగా రాములు, జిల్లా ఎరుకల యూత్ ప్రధాన కార్యదర్శిగా జగన్ ని ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సారోళ్ల యాదయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సార్ల రాజ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు నారాయణ, విట్టల్, రాములు ,జిల్లా కోశాధికారి మహేష్, రాష్ట్ర ఎరుకల యూత్ అధ్యక్షులు కుతాడి విశ్వనాథ్,జిల్లా ఎరుకల యూత్ అధ్యక్షులు సంతోష్ ,కుల పెద్దలు రిటైర్డ్ ఎస్సై అంజన్న, పోషన్న , మానయ్య, ప్రవీణ్ , బక్కన్న, శివన్న, నరేందర్,ఎరుకల కులస్తులు, యువకులు, బంధుమిత్రులు పాల్గొని, నూతనంగా ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులకు, నూతనంగా ఎన్నుకోబడిన రాష్ట్ర, జిల్లా నాయకులకు ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# చిన్నారుల ఎదుగుదలకు అంగన్వాడి కేంద్రాలు కీలకం


## 14వార్డు అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన చేయిస్తున్న కౌన్సిలర్ జాటోతు సురేష్ నాయక్




**వాస్తవ తెలంగాణ న్యూస్:** మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 10 చిన్నారుల ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు అంగన్ వాడి కేంద్రాలు ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయని, అర్హులైన ప్రతి ఒక్కరూ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని 14వ వార్డు కౌన్సిలర్ జాటోతు సురేష్ నాయక్ అన్నారు. మంగళవారం ఆయన మరిపెడ మున్సిపాలిటీ 14వ వార్డులోని అంగన్ వాడి కేంద్రాన్ని 4వ వార్డు కౌన్సిలర్ మెరుగు రాముతో కలిసి సందర్శించి సెంటర్ నిర్వహణ తీరును పరిశీలించి చిన్నారులకు అన్నప్రాసన చేయించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. పిల్లల ఆరోగ్యం, పోషణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, మెనూ ప్రకారం పిల్లలకు పరిశుభ్రమైన, రుచికరమైన భోజనం అందించాలని సూచించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని అంగన్ వాడి కేంద్రాలలో పిల్లలు, గర్భిణీలు, బాలింతల పట్ల పరిపూర్ణమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే సేవలను, పోషకాహారాన్ని

తల్లులు, పిల్లలు, బాలింతలు సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు ప్రతి నెల ప్రభుత్వం ద్వారా అందే పాలు, గుడ్లు, బాలామృతాన్ని సకాలంలో తీసుకొని, పిల్లలను ఆరోగ్యంగా ఉంచేందుకు ప్రతి రోజూ అంగన్ వాడి కేంద్రానికి పంపించాలని సూచించారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 99 రోజుల ప్రజాపాలన




**వాస్తవ తెలంగాణ న్యూస్:** 10 మార్చ్ ఎర్రపహాడ్ ,తాడ్వాయి ప్రతినిధి తాడ్వాయి మండలంలోని ఎర్రపహాడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం సందర్భంగ 11 బుధవారం మార్చ్ నాడు ప్రత్యేక నిపుణ వైద్య శిబిరం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నుండి మొత్తం 6 మంది నిపుణ వైద్యులు పాల్గొని ప్రజలకు వైద్య సేవలు అందించనున్నారు. శిబిరంలో అందుబాటులో ఉండే వైద్య విభాగాలు, ప్రసూతి మరియు గైనకాలజీ జనరల్, మెడిసిన్, ఆర్థోపెడిక్స్ దంత వైద్యం, బాల వైద్యం, (పీడియాట్రిక్స్) నేత్ర వైద్యం, (ఆఫ్తాల్మాలజీ)గ్య కేంద్రం ఎర్రపహాడ్ సిబ్బంది కూడా ఈ శిబిరంలో పాల్గొని సేవలు అందిస్తారు. గ్రామ ప్రజలు, ముఖ్యంగా గర్భిణీలు, వృద్ధులు, పిల్లలు మరియు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని వినియోగించుకొని శిబిరానికి వచ్చి నిపుణ వైద్యుల సలహాలు మరియు చికిత్స పొందగలరు. అందువల్ల పరిసర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని పిహెచ్‌సి ఎర్రపహాడ్ మెడికల్ ఆఫీసర్ తెలియజేశారు.

# రోడ్డు ప్రమాదంలో మాజీ జడ్పీటీసీ మృతి



**వాస్తవ తెలంగాణ న్యూస్:** కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 10: కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల మాజీ జడ్పీటీసీ మృతి చెందడంతో కామారెడ్డి జిల్లాలో విషాద ఛాయలు అమ్ముకున్నాయి. మెదక్ జిల్లా తూప్రాన్ ప్రాంతంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల మాజీ జడ్పీటీసీ, జడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్ రెడ్డి మృతి చెందారు. గత ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీగా గెలుపొంది.. జడ్పీ ఫ్లోర్ లీడర్‌గా ఐదేళ్లపాటు పనిచేశారు. నారెడ్డి స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి ఈ సంస్థ ద్వారా పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించేవారు. దీంతో ఆయనను పార్టీలకతీతంగా అందరు అభినందించేవారు. ఆయన మృతితో రామారెడ్డితో పాటు కామారెడ్డి జిల్లాలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# కౌన్సిలర్ అరవ లక్ష్మి ఏసిఎస్ రాజు దంపతులకు సన్మానం



**వాస్తవ తెలంగాణ న్యూస్:** జగిత్యాల ప్రతినిధి, మార్చి 10 : జగిత్యాల మున్సిపాలిటీకి 22,వ వార్డు నుండి ఎన్నికైన అరవ లక్ష్మి ఏసిఎస్ రాజు దంపతులను మంగళవారం స్థానిక అంగడి బజార్ లో మార్కండేయ దేవాల యంలో జగిత్యాల పట్టణ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు భోగ గంగాధర్ (జీఆర్), కోశాధికారి కొక్కుల ప్రభాకర్ లు ఘనంగా సన్మానించారు. గతంలో కూడా దంపతులిరువురు కౌన్సిలర్లుగా ఎన్నికై చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల బాంధవులు వేముల దేవ రాజం, సింగం గంగాధర్, సిరిపురం గంగారం, సింగం భాస్కర్, స్నేహితులు చిట్ల గంగాధర్, అక్కినపల్లి కాశీనాథం, వేముల పోచమల్లు, ఎడమల వెంకట్ రెడ్డి, బొందుకూరి శ్రీనివాస్, ఇల్లెందుల పురుషోత్తం, పెండెం గంగాధర్, మల్యాల గంగాధర్ తునికి అంజన్న తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్ కంట్రోల్ అధికారుల 'సెటిల్మెంట్' డ్రామా!




**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గా రావు.** కుత్బుల్లాపూర్/మేడ్చల్ ప్రతినిధి: రక్షించాల్సిన వారే భక్షకులుగా మారితే.. చట్టాన్ని కాపాడాల్సిన వారే అక్రమార్కులకు కొమ్ముకాస్తే సామాన్యుడి పరిస్థితి ఏమిటి? మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ పరిధిలో ఇప్పుడు ఇదే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. విధుల్లో పారదర్శకత పాటించాల్సిన డ్రగ్ కంట్రోల్ అధికారులు, కొందరు ప్రైవేట్ వ్యక్తులతో చేతులు కలిపి మెడికల్ షాపుల యజమానులను వేధింపులకు గురిచేస్తుండటం స్థానికంగా కలకలం రేపుతోంది. బాధితుల వివరాలు, అందించిన ఆధారాలు ప్రకారం...

**ఏం జరిగిందంటే?..**

జీడిమెట్ల గ్రామానికి చెందిన భాగ్య లక్ష్మీ గత కొంతకాలంగా 'నోబుల్ పెట్ అండ్ వెట్' పేరుతో పశువుల మందుల దుకాణాన్ని నడుపుతున్నారు. వ్యాపారం సాఫీగా సాగుతున్న తరుణంలో, స్థానికంగా నివసించే కూన రాజ్‌కుమార్ అనే వ్యక్తి కన్ను ఆ షాపుపై పడింది. తనకు రాజకీయ పలుకుబడి ఉందని, మంత్రికి అత్యంత ఆప్తుడినని చెప్పుకుంటూ.. షాపులో వాటా ఇవ్వాలని లేదా నెలనెలా 'మామూళ్లు' సమర్పించాలని భాగ్య లక్ష్మీ భర్తకు ఫోన్ చేసి వేధించడం మొదలుపెట్టాడు.

**అధికారులతో బెదిరింపులు.. పోలీసుల జోక్యం**

రాజ్‌కుమార్ అడిగిన దానికి యజమాని నిరాకరించడంతో, తనకున్న పరిచయాలతో డ్రగ్ కంట్రోల్ అధికారులను ఉసిగొల్పి తనిఖీల పేరుతో వేధింపులకు తెరలేపాడు. ఒక సందర్భంలో డ్రగ్ అధికారులు షాప్ ను మూసివేశారు. ఆపై కూడా వేధింపులు కొనసాగుతూ ఉండడంతో బాధితురాలు గతంలోనే జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు రాజ్‌కుమార్ ను పిలిపించి మందలించినప్పటికీ, అతని తీరులో మార్పు రాలేదు. అధికారులను అడ్డం పెట్టుకుని మళ్లీ పాత పద్ధతిలోనే బెదిరింపులకు దిగాడు.

**పరువు నష్టం దావా నోటీసు..**

చేసిందంతా చేసిన రాజ్ కుమార్ తిరిగి తన పరువు తీసాడని పేర్కొంటూ బాధితురాలు భర్త శివకుమార్ కు పరువు నష్టం దావ నోటీసు ఇచ్చాడు. దీనికి బదులుగా బాధితులు సమాధానం లాయర్ ద్వారా అందించారు. ఇది జరిగిన కొద్ది రోజులకు....

**మీడియాను చూసి జారుకున్న..**

తాజాగా, రాజ్‌కుమార్ ఫిర్యాదు మేరకు కుత్బుల్లాపూర్ మండల డ్రగ్ కంట్రోల్ అధికారి తిరుపతి. మల్కాజిగిరి డ్రగ్ కంట్రోల్ అధికారి మురళీకృష్ణ లు సదరు మెడికల్ షాపులో తనిఖీలకు వెళ్లారు. అయితే, విషయం తెలుసుకున్న మీడియా ప్రతినిధులు తనిఖీలు చేస్తున్న దుకాణానికి వెళ్లగానే అక్కడినుంచి అధికారులు జరుకునే ప్రయత్నం చేశారు. మీడియా ప్రతినిధులు ప్రశ్నించడంతో పిర్యాదు మేరకు రావడం జరిగిందని తెలిపారు. కాగా అప్పటికే వేధింపులతో విసిగిపోయిన యజమాని భాగ్యలక్ష్మి మీడియాను ఆశ్రయించి జరిగింది, జరుగుతుంది మొత్తం . మీడియా ప్రతినిధులు ముందు బాధను వెళ్లగక్కున్నారు. ఇక తనిఖీల పేరుతో హడావుడి చేస్తున్న అధికారులు సమాధానం చెప్పలేక అక్కడి నుండి జారుకోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది.

**"ప్రైవేటు వ్యక్తి ప్రయోజనాల కోసం...ప్రభుత్వ అధికారులు..**

ఒక ప్రైవేట్ వ్యక్తి ప్రయోజనాల కోసం పనిచేయడం డ్రగ్ కంట్రోల్ అధికారులు పనిచేయడం సిగ్గుచేటు అని విమర్శిస్తున్నారు. నిజాయితీగా వ్యాపారం చేసుకునే వారిని భయభ్రాంతులకు గురిచేసి, 'సెటిల్మెంట్లు' చేసుకోవాలని ఉచిత సలహాలు ఇవ్వడం వారి విధి నిర్వహణలో భాగమా?" అని స్థానిక వ్యాపారులు ప్రశ్నిస్తున్నారు. ప్రైవేట్ వ్యక్తులతో కుమ్మక్కై సామాన్యులను ఇబ్బంది పెడుతున్న అధికారులపై జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే విచారణ జరిపించాలనీ, రాజకీయ అండ చూసుకుని వ్యాపారస్తులను బ్లాక్ మెయిల్ చేస్తున్న రాజ్‌కుమార్ వంటి వ్యక్తులపై అతనికి సహకరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలనీ కోరుతున్నారు బాధితులు. అధికార ముసుగులో జరుగుతున్న ఈ దోపిడీ పర్వానికి జిల్లా యంత్రాంగం ఇప్పుడైనా అడ్డుకట్ట వేస్తుందా? లేక లోపాయికారి ఒప్పందాలతో అక్రమార్కులకు వత్తాసు పలుకుతుందా? వేచి చూడాలి.

# భాగ్యరథి డిగ్రీ కాలేజ్‌లో మత్తు పదార్థాల దుష్ప్రభావాల పై అవగాహన సదస్సు ముఖ్యఅతిథిగా జీడిమెట్ల సిఐ గడ్డం మల్లేష్



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** చింతల్: యువతలో పెరుగుతున్న మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టేందుకు మరియు వాటి వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన కల్పించేందుకు చింతల్ లోని భాగ్యరథి డిగ్రీ కాలేజ్లో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌కు చెందిన సీఐ మల్లేష్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి వివరించారు. డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును నాశనం చేసే ప్రమాదకరమైన అలవాట్లు అని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఐ నాయుడు,ఐఐ ధనుంజయ్ మరియు వారి బృందం కూడా పాల్గొని మత్తు పదార్థాల వల్ల ఆరోగ్యానికి, కుటుంబానికి మరియు సమాజానికి కలిగే నష్టాల గురించి వివరించారు. డ్రగ్స్ వినియోగంపై పోలీసులు తీసుకుంటున్న చర్యలను కూడా తెలియజేశారు. ఈ సదస్సులో కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ రాజ్, డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్ పాల్గొన్నారు. అలాగే బీకాం, బీఎస్సీ, బీబీఏ విద్యార్థులు, బోధన మరియు బోధనేతర సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.కళాశాల యాజమాన్యం మాట్లాడుతూ విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

# రామాంతపూర్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో రజిత పరమేశ్వర్ రెడ్డి..

**ఉప్పల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రామాంతపూర్ టి వి కాలనీ లో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు.వారి సమక్షంలో కేక్ కట్ చేసి మహిళా దినోత్సవాన్ని ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలకు ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రజిత్ పరమేశ్వర్ రెడ్డి పలు సంస్కృత కార్యక్రమం లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో భవాని, ఇందుమతి, రాధ, కవిత, రాధా రెడ్డి, తనూజ, గౌరి, అశ్విని, హేమవతి, దేవి , సుజాత, అనురాధ,సందీప్,భాస్కర్, రఘువీర్, సత్తి రెడ్డి సల్ల ప్రభాకర్ రెడ్డి మరియు టీవీ కాలనీ మహిళలు పాల్గొన్నారు.



# కొత్త డ్రైయిన్ చివర సోక్‌పిట్ ఏర్పాటు పనులకు భూమి పూజ చేసిన - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**వాస్తవ తెలంగాణ న్యూస్:** కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 10: మంగళవారం కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం లో పలు కార్యక్రమాలలో పాల్గొని పరిశీలించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మాచరెడ్డి మండలంలో నిర్వహించిన పలు కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పాల్గొని గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు, మురికి కాలువలు, వీధుల శుభ్రపరిచే పనులు, బ్లీచింగ్ పౌడర్ చల్లడం వంటి చర్యలను పరిశీలించారు.అదేవిధంగా ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద కొత్త డ్రెయిన్ చివర సోక్‌పిట్ ఏర్పాటు పనులకు మార్కింగ్ కు కొబ్బరికాయలు కొట్టి భూమి పూజ చేశారు.ఈ పనికి సుమారు రూ. 92 వేల వ్యయం అంచనా వేయడం జరిగిందని,గ్రామంలోని అయ్యవారి గుట్టం సమీపంలో ఉన్న పనికిరాని బోర్‌వెల్‌ను మూసివేయడం కూడా ఈ సందర్భంగా నిర్వహించారు.గ్రామాల్లో పారిశుధ్యం, మౌలిక సదుపాయాల మెరుగుదలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు.99 రోజుల ప్రణాళికలో రోజు వారి కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని, ఈ కార్యక్రమం లో అందరూ భాగస్వాములు కావాలని అన్నారు.ఈ కార్యక్రమం లో డీపీవో మురళీ, డి ఎల్ పి ఓ శ్రీనివాస్, యం ఆర్ ఓ, సరళ, మండల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గడ్డి మందు తాగి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**వాస్తవ తెలంగాణ న్యూస్:** జగిత్యాల ప్రతినిధి, మార్చి 10 : క్షణికావేశంలో గడ్డి మందు తాగి కొండాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తి మృతి చెందినట్లు వేడిపల్లి పోలీసులు మంగళవారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మేడిపల్లి మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన తలుకా రాకేష్ (29 సంవత్సరాలుఊ అనే యువకుడు మద్యానికి బానిసై, ఫిబ్రవరి 23,వ తేదీన మధ్యాహ్నం 02 .30 గంటల సమయంలో మద్యం తాగి, మత్తులో తన ఇంటికి వెళ్లి మరింత మద్యం తాగడానికి డబ్బులు ఇవ్వాలని తన తండ్రిని అడగగా, అతడు నిరాకరించగా, క్షణికావేశంలో ఇంట్లో పొలానికి కొట్టడానికి తెచ్చి వుంచిన పరాక్వాట్ గడ్డి మందును తాగాడు. తలుకా రాకేష్ కుటుంబ సభ్యులు వెంటనే అతడిని జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స చేయించారు. అదే రోజు అక్కడ నుండి మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ కు తరలించి వైద్యం అందించారు. అక్కడి నుండి తిరిగి ఈ నెల 09,వ తేదీన జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అదే రోజు రాత్రి మరణించినట్లు వైద్యులు తెలిపారు. మృతుడి తండ్రి తలుకా రవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు మేడిపెల్లి పోలీసులు తెలిపారు.

# కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ముఖ్య అతిథులుగా హాజరైన జువ్వాడి బ్రదర్స్



**వాస్తవ తెలంగాణ న్యూస్:** జగిత్యాల ప్రతినిధి, మార్చి 10 : కోరుట్ల పట్టణంలోని కింగ్స్ గార్డెన్ లో మంగళవారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జువ్వాడి బ్రదర్స్ మాట్లాడుతూ కుల మతాలకతీతంగా అన్ని వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, వైస్ చైర్మన్ మహమ్మద్ షాహేద్ ఉల్ అహద్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, కోరుట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఎ నయీమ్, పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాచారెడ్డి ఫారెస్ట్ రేంజ్ కార్యాలయాన్ని సందర్శించారు



**వాస్తవ తెలంగాణ న్యూస్:** కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 10: అటవీ శాఖలో నిర్వహించే అన్ని కార్యకలాపాలను అటవీ అధికారులు కలెక్టర్ కి ప్రదర్శించగా, గ్రామీణ అటవీ ప్రాంతాల్లో లభ్యమయ్యే స్థానిక వృక్ష జాతులు, అడవి జంతువుల పాదముద్రలు (పగ్ మార్క్స్), మల అవశేషాలు (స్కాట్స్) , ఇతర గుర్తులను వివరించారు. అదేవిధంగా అటవీ శాఖలోని కార్యకలాపాల ఫోటోలు ప్రదర్శించి, అటవీ అగ్నిప్రమాదాలను నియంత్రించడానికి ఉపయోగించే ఫైర్ ఎక్విప్‌మెంట్ , అగ్నిప్రమాదాల నియంత్రణ విధానాలను వివరించారు.కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, గ్రామీణ అటవీ ప్రాంతాల్లో అడివి సంరక్షణ, భద్రతకు అటవీ అధికారులు, ప్రజా భాగస్వామ్యంపై దృష్టి పెట్టాలన్నారు. అదేవిధంగా అటవీ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా ప్రజలకు మరింత లాభాలు చేకూరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గౌరెల్లి భద్రాచలం రోడ్డుకు పోయే భూ నిర్వాసితుల ఆవేదన



**వాస్తవ తెలంగాణ న్యూస్:** వలిగొండ ప్రతినిధి( మార్చ్): 10 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పరిధిలో గౌరెల్లి నుండి భద్రాచలం వెళ్లే జాతీయ రహదారి నేషనల్ హైవే 930 రోడ్డుకు భూములు కోల్పోయే రైతులు మేము మా తాతల నాటి నుండి వచ్చే వంశపార పర్యంగా వచ్చే భూములను నేషనల్ హైవే రోడ్లని రైతుల భూములను లాక్కునే ప్రయత్నం చేస్తుందని ఎద్దులగూడెం పొద్దుటూరు రెడ్లరేపాక మల్లేపల్లి దాసిరెడ్డిగూడెం వలిగొండ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మాకు వ్యవసాయమే జీవనోపాధిగా మేము మా మా కుటుంబాన్ని పోషించుకుంటూ బ్రతుకు సాగిస్తున్నాము అలాంటి భూములను ప్రభుత్వం రోడ్ల పేరుతో తీసుకుంటుంటే మా బతుకులు రోడ్డున పడేయడమే అని రైతులు మా భూములు ఇచ్చేది లేదని ఒకవేళ ప్రభుత్వం రైతుల భూములు తీసుకున్నట్లయితే పక్కనే వస్తున్న త్రిబుల్ ఆర్ రోడ్డుకు భూములు కోల్పోతున్న రైతులకు ఏ విధంగా నష్టపరిహారం చెల్లిస్తున్నారో అదేవిధంగా గౌరెల్లి నుండి భద్రాచలం వెళ్లే జాతీయ రహదారికి భూములు కోల్పోతున్న రైతులకు అదే నష్టపరిహారం చెల్లించవలసిందిగా రైతులు కోరుచున్నారు. మంగళవారం రోజున వలిగొండ మండలం దాసిరెడ్డిగూడెం గ్రామములో అధికారులు రోడ్డు భూమి కొలుస్తుండగా రైతులు మలుగ రవీందర్ నారి రమేష్ రావుల సంజీవరెడ్డి కొలను వెంకటరెడ్డి మల్ల వెంకటేష్ మలగ రాములు పాశం సత్తిరెడ్డి వివిధ గ్రామాల రైతులు రోడ్డు విస్తరణ కొలతలను అడ్డుకోవడం జరిగింది.

# విశారదన్ మహారాజ్ అక్రమ అరెస్టుకు నిరసనగా రాస్తారోకో




**వాస్తవ తెలంగాణ న్యూస్:**బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 10: నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ, ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిరసన వ్యక్తం చేయడంజరిగింది . ఖమ్మం జిల్లా వెలుగుమట్ల భూదాన్ బాధితులకు న్యాయం చేయాలని నిరసనగా భారీ ధర్నా నిర్వహించి, అర్థ రాత్రి కి మళ్ళీ నిరాహార దీక్ష చేస్తున్న బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ విశారదన్ మహారాజ్ ను మంగళవారం రోజు ఉదయం భారీగా పోలీసు బందోబస్తుతో అక్రమంగా అరెస్ట్ చేసి విశారదన్ ను ఎక్కడ దాచారో కూడా చెప్పడం లేదని డి.ఎస్.పి జిల్లా అధ్యక్షులు మహిపాల్ మహారాజ్ అన్నారు.భూదాన్ బాధితులకు న్యాయం చేసే వరకు మా అధినేత పోరాటం ఆగదు అని.తక్షణమే విశారదన్ ని విడుదల చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని పిలుపునిచ్చారు. మాదిగ జాగృతి సంఘం కూడా విశారదన్ ని విడుదల చేయాలని ఏసీపీకి విజ్ఞాపన పత్రాన్ని రాజు, భాగేంద్ర ,స్వప్న అందజేశారు .ఈ కార్యక్రమంలో జేఏసీ మరియు ధర్మ సమాజ్ పార్టీ నాయకులు ఉమేష్, మైపాల్,మహేష్, రాజు, బాగేంద్ర,స్వప్న నిశాంత్,మహేష్,భాస్కర్,భుమేష్, మహిళలు,ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొగలరు.

# అనారోగ్యంతో చనిపోయిన మున్సిపల్ జవాన్ షరీఫ్ వారి కుటుంబాన్ని పరామర్శించిన టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి





**వాస్తవ తెలంగాణ న్యూస్:** కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 10: కామారెడ్డి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో జవాన్ గా విధులు నిర్వహిస్తున్న షరీఫ్ అకస్మాత్తుగా ఈ రోజు ఉదయం 10:00 గంటలకు అనారోగ్యంతో చనిపోగా నివాళ్ళులు అర్పించినా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసినా టీపీసీసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ,ఈ కార్యక్రమంలో,కామారెడ్డి మాజీ కౌన్సిలర్లు,పంపరి శ్రీనివాస్,జూలూరి సుధాకర్,సునీల్ గౌడ్,బల్ల శ్రీనివాస్,ఉన్నారు.

# కామారెడ్డి దేవునిపల్లి పీహెచ్సీని సందర్శించిన డీఎంహెచ్ వో



**వాస్తవ తెలంగాణ న్యూస్:** కామరెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 10 : దేవునిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న మెగా వైద్య శిబిరాన్ని డీఎంహెచ్వో డాక్టర్ రవీందర్ గౌడ్ సందర్శించారు. అన్ని రకాల వైద్య సదుపాయాలను కల్పిస్తున్న ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి వైద్యులను అభినందించారు. మెగా వైద్య శిబిరంలో ప్రజల స్పందనపై యం ఓ డా.రాంబాయిని అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు.

# కొత్త గవర్నర్కు స్వాగతం పలికిన సీఎం



**వాస్తవ తెలంగాణ న్యూస్:** కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 10:. తెలంగాణ గవర్నర్ గా నియమితులైన శివప్రతాప్ శుక్లా ఆ హోదాలో తొలిసారి రాష్ట్రానికి వచ్చారు. శంషాబాద్ విమానాశ్రయంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, సీఎస్ రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి ఆయనకు స్వాగతం పలికారు. గవర్నర్ దంపతులతో సీఎం రేవంత్ కాసేపు ముచ్చటించారు. రేపు హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్ కొత్త గవర్నర్తో ప్రమాణం చేయించనున్నారు.



# నీల్ ప్లాన్ ఇదేనా..?

## సలార్ 2 కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఫ్యాన్స్
## ఎన్టీఆర్ 'డ్రాగన్' మూవీపై భారీ అంచనాలు
## సలార్ తరహాలో రెండు పార్టులుగా డ్రాగన్?
## ప్రశాంత్ నీల్ మాస్ ప్లాన్ ఇదేనా?

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, సెన్సేషనల్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్.. ఈ ఇద్దరి కాంబోలో రూపొందిన మూవీ సలార్. ఈ సినిమా (వీశీజఱవ) ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిందో తెలిసిందే. ఈ మూవీకి సెకండ్ పార్ట్ ఉందని అనౌన్స్ చేశారు కానీ.. ఇంత వరకు పట్టాలెక్కలేదు. ఇదిలా ఉంటే.. ఇప్పుడు సలార్ బాటలో ఎన్టీఆర్ డ్రాగన్ అంటూ వార్తలు రావడం ఆసక్తిగా మారింది. ఇంతకీ.. సలార్ కి, డ్రాగన్ కి లింక్ ఏంటి..? ప్రశాంత్ నీల్ ప్లాన్ ఏంటి..?

**త్వరలో సెట్స్ పైకి సలార్ 2**

సలార్ మూవీ ప్రభాస్.. కి బ్లాక్ బస్టర్ సక్సెస్ అందించింది. ఇంకా చెప్పాలంటే.. ప్రభాస్ ని ఊర మాస్ గా, పవర్ ఫుల్ గా అభిమానులు ఎలా చూడాలి అనుకున్నారో అలా చూపించారు. దీంతో ఈ సినిమా కథ ఎలా ఉన్నా.. ప్రభాస్ క్యారెక్టర్ మాత్రం జనాలకు విపరీతంగా నచ్చేసింది. అందుకనే.. సలార్ పార్ట్ 2 కోసం అభిమానులే కాదు.. సామాన్య ప్రేక్షకులు కూడా ఆతృతగా ఎదురు చూస్తున్నారు. ఇటీవల




సలార్ ప్రొడ్యూసర్ విజయ్ కిరగందూర్.. త్వరలోనే సలార్ 2 సెట్స్ పైకి వస్తుందని తెలియచేశారు. దీంతో డార్లింగ్ ఫ్యాన్స్ సలార్ 2 అప్ డేట్ కోసం ఎదురు చూస్తున్నారు.

**డ్రాగన్ రెండు పార్టులా...?**

ఇదిలా ఉంటే.. సలార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్.. ప్రస్తుతం యంగ్ టైగర్ ఎన్టీఆర్ తో భారీ పాన్ ఇండియా మూవీ చేస్తున్న విషయం తెలిసిందే. దీనికి డ్రాగన్ అనే టైటిల్ పరిశీలనలో ఉంది. ఇటీవల జోర్డాన్ లో ఎన్టీఆర్ తో పాటు ప్రధాన తారాగణం పై కీలక సన్నివేశాలు చిత్రీకరించారు. ఎన్టీఆర్ ను ఇంత వరకు ఎవరూ చూపించని విధంగా చాలా పవర్ ఫుల్ గా చూపించబోతున్నాడట ప్రశాంత్ నీల్ . అయితే.. సలార్ సినిమాని ఎలాగైతే రెండు పార్టులుగా తీస్తున్నారో.. పార్ట్ 1 టైమ్ లోనే సలార్ 2 కు సంబంధించిన కీలక సన్నివేశాలు తీసినట్టుగా.. డ్రాగన్ మూవీని కూడా రెండు పార్టులుగా తీయాలి అనుకుంటున్నారని.. ఫస్ట్ పార్ట్ చేస్తున్నప్పుడే సెకండ్ పార్ట్ కు సంబంధించి కీలక సన్నివేశాలు కూడా షూట్ చేయనున్నారని టాక్. అయితే.. ఇది నిజమేనా..? కాదా..? అనేది తెలియాల్సివుంది.



# ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ బర్త్ డే గిఫ్ట్ రెడీ!



పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ -పుష్ప 2- తరువాత మూడవ భాగంగా -పుష్ప ది ర్యాంపేజ్-ని చేయనున్న విషయం తెలిసిందే. అయితే దానికి ముందు బన్నీ సినిమాల పరంగా వరుస క్రేజీ ప్రాజెక్టలతో ర్యాంపేజ్ చేస్తూ అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తున్నాడు. వరుసగా పాన్ ఇండియా రేంజ్‌కి ఏమాత్రం తగ్గకుండా అంతకు మించి అన్నట్టుగా సినిమాలు ప్లాన్ చేస్తుకుంటూ వస్తున్నాడు. -పుష్ప 2- తరువాత ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ డైరెక్షన్‌లో భారీ పాన్ వరల్డ్ మూవీకి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే.కోలీవుడ్ భారీ చిత్రాల నిర్మాణ సంస్థగా పేరున్న సన్ పిక్చర్స్ ఈ ప్రాజెక్ట్‌ని అత్యంత భారీ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. బన్నీ సూపర్ హీరో తరహా క్యారెక్టర్‌లో నెవర్ బిఫోర్ అవతార్‌లో కనిపించనున్న ఈ మూవీలో బాలీవుడ్ బ్యూటీ దీపికా పదుకోన్ మెయిన్ హీరోయిన్‌గా నటిస్తోంది. తన క్యారెక్టర్ కూడా పవర్ ఫుల్‌గా ఉంటుందని, ఓ వారియర్‌గా తన క్యారెక్టర్‌ని అట్లీ డిజైన్ చేశాడు. ఇప్పటికే ఆమెపై పలు కీలక పోరాట ఘట్టాల్ని షూట్ చేసిన అట్లీ ..బన్నీపై మరిన్ని ప్రధాన సీన్‌లని రూపొందిస్తున్నారు.మృణాల్ ఠాకూర్, రష్మిక మందన్న కూడా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇంత వరకు అఫీషియల్‌గా వీరి పేర్లని మేకర్స్ ప్రకటించనప్పటికీ ఈ వార్తలని మాత్రం ఖండించకపోవడం తెలిసిందే. ఇటీవల శిరీష్ వివాహం కారణంగా షూటింగ్‌కి బ్రేక్ ఇచ్చిన అట్లీ మళ్లీ షూట్‌ని స్టార్ట్ చేస్తున్నాడు. ఇదిలా ఉంటే వీఎఫ్ ఎక్స్‌కు అత్యంత ప్రధాన్యం ఉన్న ఈ మూవీకి సంబంధించిన తాజాగా ఓ కీలక అప్ డేట్ నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఇంత వరకు ఈ మూవీ టైటిల్‌తో పాటు బన్నీ క్యారెక్టర్‌కు సంబంధించిన లుక్‌ని కూడా రివీల్ చేయని మేకర్స్ ఇందు కోసం భారీ ప్లాన్ చేస్తున్నట్టుగా తెలిసింది.ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుట్టిన రోజు సందర్భంగా ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్‌ని భారీ స్థాయిలో రిలీజ్ చేయాలని అట్లీ ప్లాన్ చేస్తున్నాడు. ఇప్పటికే దీనికి సంబంధించిన ఏర్పాట్లు మొదలు పెట్టిన అట్లీ గ్లింప్స్‌ని బాలీవుడ్ బాద్ షా షారుక్ ఖాన్ చేత రిలీజ్ చేయించబోతున్నాడట. అయితే షారుక్ నేరుగా పాల్గొనకుండా వర్చువల్‌గా పాల్గొని ఈ మూవీ గ్లింప్స్‌ని రిలీజ్ చేయబోతున్నాడని ఇన్ సైడ్ టాక్. షారుక్ ఖాన్ తో అట్లీ -జవాన్-ని రూపొందించిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి ఇద్దరి మధ్య మంచి బాండ్ ఏర్పడింది.ఆ బాండ్ కారణంగానే షారుక్ ఖాన్ చేత ఐకార్ స్టార్ మూవీ గ్లింప్స్‌ని రిలీజ్ చేయాలని, బర్త్‌డే గిఫ్ట్‌ని అందించాలని దర్శకుడు అట్లీ ప్లాన్ చేస్తున్నారని తెలిసింది. ఏప్రిల్ 8న బన్నీ బర్త్‌డే. అయితే ఒక్క రోజు ముందుగానే అంటే ఏప్రిల్ 7న బర్త్ డే గిఫ్ట్‌ని అట్లీ ప్లాన్ చేశాడట. ఏప్రిల్ ఉదయం 11:59నిమిషాలకు-ూా22 ఫస్ట్ లుక్ గ్లింప్స్‌ని రిలీజ్ చేయబోతున్నారు. పాన్ వరల్డ్ స్థాయిలో రూపొందుతున్న ఈ క్రేజీ మూవీ గ్లింప్స్‌తో భారీ స్థాయిలో వరల్డ్ వైడ్‌గా హంగామా చేయబోతున్నారట.

# సల్మాన్ సూపర్‌హీరో సినిమాలో సౌత్ బ్యూటీ జాక్‌పాట్



బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్ తన కెరీర్‌లో సరికొత్త ప్రయోగానికి సిద్ధమవుతున్నారు. వరుస విజయాలతో దూసుకుపోతున్న సౌత్ డైరెక్టర్ల వైపు మొగ్గు చూపుతున్న సల్మాన్, ఈసారి పాన్ ఇండియా స్థాయిలో భారీ -సూపర్ హీరో- చిత్రాన్ని ప్లాన్ చేశారు. -ది ఫ్యామిలీ మ్యాన్, ఫర్జీ వంటి బ్లాక్ బస్టర్ వెబ్ సిరీస్‌ల సృష్టికర్తలు రాజ్ అండ్ డీకే ఈ చిత్రానికి దర్శకత్వం వహించనుండటం విశేషం. ఈ క్రేజీ కాంబినేషన్ అనౌన్స్‌మెంట్ రాకముందే బాలీవుడ్ సర్కిల్స్‌లో ఈ ప్రాజెక్ట్ గురించి వాడివేడిగా చర్చ జరుగుతోంది. ఈ సినిమాలో సల్మాన్ ఖాన్ సరసన నటించబోయే కథానాయిక ఎవరనేది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ప్రధానంగా సౌత్ లేడీ సూపర్ స్టార్ నయనతార.. టాలెంటెడ్ బ్యూటీ సమంత పేర్లు వినిపిస్తున్నాయి. అయితే ప్రస్తుతానికి అందుతున్న సమాచారం ప్రకారం.. సమంతే ఈ రేసులో ముందంజలో ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో వచ్చిన -ది ఫ్యామిలీ మ్యాన్ 2-, -సిటాడెల్: హనీ బన్నీ- ప్రాజెక్టుల ద్వారా సమంతకు ఆ దర్శకులతో మంచి అనుబంధం ఉండటమే దీనికి ప్రధాన కారణం.

సమంత ఫేవరెట్ కావడానికి మరో బలమైన కారణం ఈ బ్యూటీకి యాక్షన్ పాత్రల్లో ఉన్న పట్టు. ఈ చిత్రం సూపర్ హీరో కథాంశంతో సాగడం వల్ల.. కథానాయిక పాత్ర కేవలం గ్లామర్‌కే పరిమితం కాకుండా పవర్‌ఫుల్ యాక్షన్ ప్యాక్డ్ రోల్‌గా ఉంటుందని సమాచారం. -ఫ్యామిలీ మ్యాన్-లో రాజీగా, -సిటాడెల్-లో గూఢచారిగా సమంత కనబరిచిన పరాక్రమం చూసిన తర్వాత సల్మాన్ ఖాన్ లాంటి భారీ యాక్షన్ స్టార్ పక్కన సమంత సరిగ్గా సరిపోతుందని దర్శకులు భావిస్తున్నారు.మరోవైపు నయనతార పేరు కూడా గట్టిగానే పరిశీలనలోకి వచ్చింది. ఇప్పటికే సల్మాన్ ఖాన్ - ఏఆర్ మురుగదాస్ కాంబినేషన్‌లో వచ్చిన -సికందర్- లో నయన్ నటించాల్సి ఉన్నా అప్పుడు కుదరలేదు. అందుకే ఇప్పుడు సల్మాన్ భాయ్ ఆఫర్ ఇవ్వాలని భావించారట. కానీ రాజ్ అండ్ డీకే సమంతను ఫైనల్ చేసారని గుసగుస వినిపిస్తోంది. దర్శకద్వయం మేకింగ్‌కు సమంత మరింత ఈజీగా సెట్ అవుతుందనేది ఇన్ సైడ్ టాక్.సల్మాన్ ఖాన్ తన ఇమేజ్‌ను పూర్తిస్థాయిలో రీబూట్ చేసే క్రమంలో ఈ సూపర్ హీరో చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నారు.

టెక్నికల్‌గా హై స్టాండర్డ్స్‌లో ఉండే రాజ్ అండ్ డీకే మేకింగ్ కి సల్మాన్ మాస్ ఇమేజ్ తోడైతే ఇండియన్ బాక్సాఫీస్ వద్ద రికార్డులు తిరగరాయడం ఖాయమని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ ప్రాజెక్టులో సమంత ఫైనల్ అయితే.. సల్మాన్ - సమంత కాంబినేషన్‌లో వచ్చే మొదటి చిత్రంగా ఇది భారీ హైప్‌ను అందుకుంటుంది. త్వరలోనే ఈ భారీ ప్రాజెక్టుకు సంబంధించి అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. సల్మాన్ భాయ్ ఈసారి విదేశీ టెక్నీషియన్లు, సౌత్ టాలెంట్‌ను మిక్స్ చేసి సరికొత్త విజువల్ వండర్‌ను ఆవిష్కరించాలని చూస్తున్నారు. యాక్షన్ ఎంటర్‌టైనర్లకే కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే సల్మాన్ మొదటిసారి సూపర్ హీరో పాత్రలో ఎలా కనిపిస్తారో.. సమంత అతడికి ఎలాంటి సపోర్ట్ ఇస్తుందో చూడాలని సినీ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794